# నిజం చెప్తాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | గురువారం | 03-07-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:112 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## ఫార్ములా ఈ రేస్ కేసు

హైదరాబాద్?లో జరిగిన ఫార్ములా ఈ-రేస్ కేసు విచారణలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న సీనియర్ ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్‌కు ఏసీబీ అధికారులు మరోమారు నోటీసులు జారీ చేశారు. మాజీ మంత్రి కేటీఆర్ ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా ఈ నోటీసులు జారీ చేశారు.

## పెద్దారెడ్డికి ఇదే నా ఫైనల్ వార్నింగ్

వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిపై తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో పెద్దారెడ్డి అరాచకాలకు హద్దు లేకుండా పోయిందని, చట్టాలను పక్కనపెట్టి తనపై, తన కుమారుడిపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపారని ఆయన మండిపడ్డారు.



## కార్పొరేట్ వైద్యులు ప్రభుత్వ ఆసుపత్రుల్లో
# సేవలు అందించాలి

### ఆరోగ్యశ్రీ పరిమితి రూ. 10 లక్షలకు పెంపు

- కార్పొరేట్ వైద్యులు నెలకు ఒకసారైనా ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవ చేయాలని విజ్ఞప్తి
- ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 10 లక్షలకు పెంచినట్లు వెల్లడి
- రూ. 3 వేల కోట్లతో ఉస్మానియాకు కొత్త భవనం, నిమ్స్‌లో మరో 2 వేల పడకలు
- డిసెంబర్ 9 నాటికి రాష్ట్రవ్యాప్తంగా 7 వేల పడకలతో కొత్త ఆసుపత్రులు
- బంజారాహిల్స్ లో కొత్తగా నిర్మించిన ఏఐజి ఆసుపత్రి భవనం ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఫార్మా సూటికల్స్ రంగంలో హైదరాబాద్ అత్యుత్తమ నగరంగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు



హైదరాబాద్,జూలై02,(నిజం చెపుతాం) హైదరాబాద్ బంజారాహిల్స్ లో కొత్తగా నిర్మించిన ఏఐజి ఆసుపత్రి భవన సముదాయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ మధ్యాహ్నం ప్రారంభించారు.అనంతరం ఆయన మట్లాడారు. వైద్యరంగంలో ప్రభుత్వం సాధించిన పురోగతిని వివరించారు. మెడికల్ టూరిజానికి హైదరాబాద్ హబ్ గా మారిందని పేర్కొన్నారు.

02

## చంద్రబాబు, రేవంత్ మధ్య చీకటి
# ఒప్పందముంది

- చంద్రబాబుకు రేవంత్ బ్యాగ్ మ్యాన్ గా మారారన్న హరీశ్
- తెలంగాణ ప్రయోజనాలకు విరుద్ధంగా బనకచర్లకు మద్దతిస్తున్నారని విమర్శ
- రేవంత్ కు బేసిన్ల గురించి తెలియదని ఎద్దేవా
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు



02

హైదరాబాద్,జూలై02,(నిజం చెపుతాం) ఏపీ సీఎం చంద్రబాబు కోసం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'బ్యాగ్ మ్యాన్'గా మారి రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ రాష్ట్ర హక్కులు, ప్రజల సంక్షేమం కోసమే పనిచేస్తుంటే, రేవంత్ రెడ్డి మాత్రం కేవలం తన రాజకీయాలకే ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన ఆరోపించారు.ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రగతి భవన్‌లో నీటిపారుదల శాఖపై ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌పై హరీశ్ రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆ ప్రజెంటేషన్ చూస్తే హైదరాబాద్‌లో కాకుండా అమరావతిలో ఇచ్చినట్లుందని, దాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమే తయారు చేసిందనే అనుమానం కలుగుతోందని ఆయన ఎద్దేవా చేశారు. బనకచర్ల ప్రాజెక్టును ఏపీ సీఎం ఎలా ముందుకు తీసుకెళ్తున్నారో, ఎలాంటి వ్యాఖ్యలు చేశారో ఆ ప్రజెంటేషన్‌లో ఉద్దేశపూర్వకంగానే చూపించలేదని ఆరోపించారు.

# జీఎస్టీ తగ్గింపు ఆలోచనలో కేంద్రం

- మధ్యతరగతికి త్వరలో గుడ్ న్యూస్ చెప్పనున్న కేంద్ర ప్రభుత్వం
- వంట సామాగ్రి, బట్టలు, టూత్‌పేస్ట్, కుక్కర్లు, బట్టలు వంటివి చౌకగా మారే ఛాన్స్
- 12% జీఎస్టీ శ్లాబును రద్దు చేసేందుకు యత్నం.. కొన్ని రాష్ట్రాల అభ్యంతరం
- త్వరలో జరగనున్న జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో తుది నిర్ణయం
- ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్



02

ఆదాయపన్నులో రాయితీలతో వేతన జీవులకు కొంత ఊరట కల్పించిన కేంద్ర ప్రభుత్వం, ఇప్పుడు మధ్యతరగతి, పేద ప్రజలకు మరో శుభవార్త చెప్పేందుకు సిద్ధమవుతోంది. నిత్యావసర వస్తువులపై వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) భారాన్ని తగ్గించేందుకు కసరత్తు చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.ప్రస్తుతం 12 శాతం పన్ను శ్లాబును పూర్తిగా తొలగించడం..




## పార్లమెంట్ భద్రతా వైఫల్యం కేసులో ఇద్దరు
# నిందితులకు బెయిల్

- 2023 డిసెంబర్ 13న పార్లమెంట్‌లో భద్రతా వైఫల్యం ఘటన
- నీలమ్ ఆజాద్, మహేశ్ కుమావత్‌లకు బెయిల్ మంజూరు చేసిన ఢిల్లీ హైకోర్టు
- ఢిల్లీ విడిచి వెళ్లరాదని, మీడియాతో మాట్లాడకూడదని షరతు

న్యూఢిల్లీ,జూలై02,(నిజం చెపుతాం) దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పార్లమెంట్ భద్రతా వైఫల్యం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించి అరెస్టయిన ఇద్దరు నిందితులు నీలమ్ ఆజాద్, మహేశ్ కుమావత్‌లకు ఢిల్లీ హైకోర్టు ఈరోజు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. నిందితులిద్దరూ రూ. 50,000 చొప్పున వ్యక్తిగత పూచీకత్తు సమర్పించాలని, దానికి తోడు ఇద్దరి చొప్పున హామీ ఇవ్వాలని కోర్టు స్పష్టం చేసింది. బెయిల్ సమయంలో నిందితులు కఠినమైన షరతులను పాటించాల్సి ఉంటుందని ధర్మాసనం తేల్చిచెప్పింది. ఈ కేసుకు సంబంధించి మీడియాకు గానీ, సోషల్ మీడియాలో గానీ ఎలాంటి ఇంటర్వ్యూలు లేదా ప్రకటనలు చేయరాదని ఆదేశించింది. అలాగే, తదుపరి ఉత్తర్వులు వెలువడేంత వరకు ఢిల్లీ విడిచి వెళ్లకూడదని స్పష్టం చేసింది. దీంతో పాటు ప్రతి సోమ, బుధ, శుక్రవారాల్లో దర్యాప్తు సంస్థ ముందు తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశాల్లో పేర్కొంది.2023 డిసెంబర్ 13న పార్లమెంట్‌లో భద్రతా వైఫల్యం ఘటన జరిగిన విషయం తెలిసిందే. సాగర్ శర్మ, మనోరంజన్ డి అనే ఇద్దరు వ్యక్తులు సందర్శకుల గ్యాలరీ నుంచి లోక్‌సభ ఛాంబర్‌లోకి దూకి, కలర్ స్మోక్ క్యాన్‌లతో కలకలం సృష్టించారు.

## మేడారం జాతర
# తేదీలు ఖరారు..

- మేడారం మహాజాతర తేదీలను ప్రకటించిన పూజారులు
- వచ్చే ఏడాది జనవరి 28 నుంచి 31 వరకు జాతర నిర్వహణ
- ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా ప్రసిద్ధి
- జనవరి 28న గద్దెలపైకి సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు
- 29న చిలకలగుట్ట నుంచి సమ్మక్క తల్లి ఆగమనం
- 31న వనప్రవేశంతో జాతరకు ముగింపు

02



## కేసీఆర్ ను తిట్టడమే
# రేవంత్ లక్ష్యం

- బనకచర్లపై పాత పాటే పాడారని ఎద్దేవా
- కేసీఆర్ గోదావరి జలాలు వాడుకోమని చెప్పడం బనకచర్లకు అనుమతి ఇచ్చినట్లు ఎలా అవుతుందని ప్రశ్న
- చంద్రబాబును కాపాడాలి.. కేసీఆర్ ను తిట్టాలి..
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్



02

## కర్ణాటక ముఖ్యమంత్రి మార్పు
# ఊహాగానాలకు తెర



02

కర్ణాటక రాజకీయాల్లో గత కొద్ది రోజులుగా తీవ్ర చర్చనీయాంశంగా మారిన నాయకత్వ మార్పు అంశానికి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్వయంగా తెరదించారు. ఐదేళ్ల పూర్తి కాలం తానే ముఖ్యమంత్రిగా కొనసాగుతానని ఆయన బుధవారం స్పష్టంగా ప్రకటించారు. దీంతో రాష్ట్రంలో ముఖ్యమంత్రి మార్పు ఖాయమంటూ సాగుతున్న ప్రచారానికి ఫుల్‌స్టాప్ పడినట్లయింది.బుధవారం మీడియాతో మాట్లాడిన సిద్ధరామయ్య, ముఖ్యమంత్రి మార్పు గురించి వస్తున్న వార్తలపై స్పందించారు. "ఐదేళ్ల పాటు నేనే ముఖ్యమంత్రిగా ఉంటాను. ఈ విషయంలో మీకెందుకు అనుమానాలు వస్తున్నాయి?" అని ఆయన ఎదురు ప్రశ్నించారు.

- ఐదేళ్ల పాటు తానే ముఖ్యమంత్రిగా కొనసాగుతానని సిద్ధరామయ్య స్పష్టీకరణ
- ప్రతిపక్షాల వ్యాఖ్యలను కొట్టిపారేసిన కర్ణాటక ముఖ్యమంత్రి
- సిద్ధరామయ్యకు మద్దతివ్వడం తప్ప మరో మార్గం లేదన్న డీకే శివకుమార్
- అధిష్ఠానం ఆదేశాలను పాటిస్తానని వ్యాఖ్య
- ఐదేళ్లు నేనే ముఖ్యమంత్రి అన్న సిద్ధరామయ్య...
- మద్దతివ్వడం తప్ప మార్గం లేదన్న డీకే శివకుమార్

# ఐదేళ్లు నేనే ముఖ్యమంత్రి అన్న సిద్ధరామయ్య...

అని ఆయన ఎదురు ప్రశ్నించారు. ముఖ్యమంత్రిని మారుస్తారంటూ బీజేపీ, జేడీఎస్ వంటి ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. "వారు కాంగ్రెస్ అధిష్ఠానమా? మా పార్టీ అంతర్గత విషయాల గురించి మాట్లాడటానికి వాళ్లెవరు?" అని ఆయన కొట్టిపారేశారు.అదిష్ఠానం ఏది చెబితే అది చేయడమే నా కర్తవ్యం: డీకే శివకుమార్ఈ పరిణామాలపై ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కూడా స్పందించారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు తన పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. "ఆయనకు అండగా నిలవడం తప్ప నాకు మరో దారి లేదు. నేను ఆయనకు మద్దతు ఇవ్వాలి. పార్టీ అధిష్ఠానం ఏది చెబితే అది చేయడమే నా కర్తవ్యం" అని శివకుమార్ పేర్కొన్నారు.ఇటీవల కొందరు కాంగ్రెస్ నేతలు చేసిన వ్యాఖ్యలే ఈ నాయకత్వ మార్పు చర్చకు ఆజ్యం పోశాయి. కాంగ్రెస్ ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్ మాట్లాడుతూ, మరో రెండు, మూడు నెలల్లో డీకే శివకుమార్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారని అన్నారు. పార్టీ కోసం ఎవరు కష్టపడ్డారో అందరికీ తెలుసని, అధిష్ఠానం కూడా శివకుమార్ గురించే ఆలోచిస్తోందని వ్యాఖ్యానించారు. దీనికి తోడు, మరో మంత్రి కే.ఎన్. రాజన్న సైతం సెప్టెంబర్ తర్వాత రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు వస్తాయని చెప్పడంతో ఈ ఊహాగానాలు మరింత ఊపందుకున్నాయి.

# ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు





సంస్థాన్ నారాయణపురం,జులై2,(నిజం చెపు తాం): సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుడు మేర కిష్టయ్య,నూతన గృహానికి భూమి పూజ కార్యక్రమం చేశారు కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పేదింటి కుటుంబాల ఇంటి నిర్మాణ కల సాకారం అవుతుందని,ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఖచ్చితంగా ఇండ్లు వస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి,మహమ్మద్ అక్బర్ అలీ,జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ,జిల్లా కార్యదర్శి ఏపూరి సతీష్,రాసమల్ల యాదయ్య,రత్తి పెల్లి యాదయ్య,చిలువేరు నరసింహ,రాచకొండ రమేష్ బాబు,కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు చిలువేరు కృష్ణ,మాజీ వార్డ్ మెంబర్ ఎండి ముస్తఫా ఖాన్,భూపని బలరాం,చిలువేరు( పాల)అంజయ్య,చిలువేరు శంకర్,ఎండి యూసుఫ్ ఖాన్,అంతటి స్వామి,రేవనపల్లి గోపాల్,మద్ది గాలయ్య,తదితరులు పాల్గొన్నారు

# వాటర్ షెడ్ అధికారుల ఆధ్వర్యంలో గ్రామసభ



సంస్థాన్ నారాయణపురం,కొత్తగూడెం,జులై2,(నిజం చెపుతాం) సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని వాటర్ షెడ్ అధికారుల ఆధ్వర్యంలో కొత్తగూడెం గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర గ్రామ సభ నిర్వహించారు. ఇందులో ముఖ్యంగా రైతులకు పనిముట్లు సబ్సిడీ ద్వారా అందివ్వడం జరుగుతుందని తెలియజేశారు. ఈ వాటర్ షెడ్ రైతులకు ఇస్తున్న సబ్సిడీని అందరూ ఉపయోగించుకోవాలని మండల అభివృద్ధి అధికారి ప్రమోద్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఓబీసీ అధ్యక్షుడు గణం అంజయ్య,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రాచకొండ జంగయ్య,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చెర్కుపల్లి బీరయ్య,సిపిఎం నాయకులు కొమ్ము మల్లేశం,మండల అధికారులు,ఇతర పార్టీ నాయకులు,గ్రామ రైతులు,తదితరులు,పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులతో సమీక్ష సమావేశం

తుర్కపల్లి, జూలై 2(నిజం చెపుతాం) :తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో బుధవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ దేశ నాయక్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరగా ముగ్గులు పోసుకొని ఇండ్లను నిర్మించుకోవాలని అన్నారు. మేస్త్రీలు మార్కెట్ ధర కంటే ఎక్కువగా లబ్ధిదారుల నుండి వసూలు చేయకూడదని ఒకవేళ వసూలు చేసినట్లయితే చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వం ఆదేశించిన కొలతల ప్రకారం బేస్మెంట్ 400 నుండి 600 అడుగుల వరకు మాత్రమే ఉండాలని, 12 ఎం ఎం స్టీల్ రాడ్డులతో మాత్రమే పిల్లర్ నిర్మించుకోవాలని అన్నారు. లబ్ధిదారులకు ఇసుక కోసం ఇబ్బందులు పడవద్దని మండలంలో కాకుండా పక్క మండలం లో ఉన్న వాగులోనుండి ఇసుక రవాణాకు అనుమతిని ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇండ్ల నిర్మాణానికి సిమెంటుకలను వాడుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, హౌసింగ్ డిఇ శ్రీరాములు, హౌసింగ్ ఏఈ స్వర్ణ, పంచాయితీ కార్యదర్శి ఒగ్గ మధు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్పొరేట్ వైద్యులు సేవలు అందించాలి!: సీఎం రేవంత్ రెడ్డి

కార్పొరేట్ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న వైద్యులు తమ సామాజిక బాధ్యతగా ఏడాదికి కనీసం ఒక నెల రోజుల పాటు ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిరుపేదలకు సేవలు అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. సామాన్య ప్రజలకు సేవ చేయడం ద్వారా వైద్య వృత్తిలో గొప్ప అనుభూతి, ఆత్మ సంతృప్తి లభిస్తాయని ఆయన అన్నారు.బుధవారం నాడు హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో ఏఐజీ (%ూ×+%) ఆసుపత్రి నూతన విభాగాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రికి వెళితే ప్రాణాలు పోతాయనే అపోహను ప్రజల నుంచి తొలగించాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఇందులో భాగంగా కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ వైద్య రంగాన్ని బలోపేతం చేస్తున్నామని తెలిపారు.వందేళ్ల చరిత్ర కలిగిన ఉస్మానియా ఆసుపత్రికి 30 ఎకరాల స్థలంలో రూ. 3 వేల కోట్ల వ్యయంతో అధునాతన భవనాన్ని నిర్మిస్తున్నామని వెల్లడించారు. అలాగే, నిమ్స్‌లో మరో 2 వేల పడకల విభాగాన్ని ప్రారంభించనున్నట్లు చెప్పారు. వీటితో పాటు వరంగల్, అల్వాల్, ఎల్బీ నగర్, సనత్‌నగర్ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న ఆసుపత్రులతో కలిపి వచ్చే డిసెంబర్ 9 నాటికి రాష్ట్రంలో కొత్తగా 7 వేల పడకలను అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించినట్లు వివరించారుకొత్త వేదిక ఏర్పాటుకు సూచనకార్పొరేట్ రంగంలో, విదేశాల్లో స్థిరపడిన వైద్యులు రాష్ట్రంలో సేవలు అందించాలనుకున్నా, అందుకు సరైన వేదిక లేదని ముఖ్యమంత్రి అన్నారు. "అమెరికాలో స్థిరపడిన మన రాష్ట్ర వైద్యులు ఇక్కడికి వచ్చినప్పుడు వారి సేవలను వినియోగించుకోవడానికి ప్రస్తుతం ఒక ప్లాట్‌ఫామ్ లేదు. అలాంటి వారికోసం ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించాం" అని ఆయన తెలిపారు. ఈ వేదిక ద్వారా కార్పొరేట్ వైద్యులు ప్రభుత్వ ఆసుపత్రులతో అనుసంధానమై పేదలకు సేవ చేసే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు.ఆరోగ్య రంగానికి అధిక ప్రాధాన్యతప్రజలపై వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు తాము అధికారంలోకి రాగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 2 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచామని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కింద ఇప్పటివరకు రూ. 1,400 కోట్లు పేదల వైద్యం కోసం ఖర్చు చేశామన్నారు. విద్య, వైద్య రంగాలకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, బడ్జెట్‌లో వైద్య రంగానికి రూ. 11,500 కోట్లు, విద్యారంగానికి రూ. 21 వేల కోట్లు కేటాయించామని వివరించారు.మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టిరాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల్లో ఉన్న కోటి మంది మహిళల ఆరోగ్య వివరాలతో హెల్త్ ప్రొఫైల్స్ తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. మహిళల్లో క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయని, నివారణ చర్యల్లో భాగంగా వారందరికీ ప్రత్యేక ఐడీ నంబర్‌తో కూడిన హెల్త్ కార్డులు జారీ చేస్తామని అన్నారు.క్యాన్సర్ చికిత్సలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన డాక్టర్ నోరి దత్తాత్రేయుడును రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా నియమించిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ డాక్యుమెంట్‌లో ఆరోగ్య రంగానికి ఒక ప్రత్యేక అధ్యాయాన్ని కేటాయించామని, డాక్టర్ నాగేశ్వర రెడ్డి వంటి నిపుణుల భాగస్వామ్యం కూడా తీసుకుంటామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఏఐజీ ఆసుపత్రి సేవలను ముఖ్యమంత్రి అభినందించారు. ప్రపంచవ్యాప్తంగా 65 దేశాల నుంచి రోగులు చికిత్స కోసం ఏఐజీకి రావడం రాష్ట్రానికే గర్వకారణమని కొనియాడారు. మన నర్సులకు జపాన్‌లో మంచి డిమాండ్ ఉన్నందున, వారికి జపనీస్ భాషలో శిక్షణ ఇప్పించాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.

# చంద్రబాబు, రేవంత్ మధ్య చీకటి ఒప్పందం ఉంది

బనకచర్ల కట్టే చంద్రబాబు రేవంత్‌కు దేవుడిలా కనిపిస్తున్నారు. అదే బనకచర్లను ఆపాలని పోరాడుతున్న బీఆర్ఎస్ మాత్రం చచ్చిన పాములా కనిపిస్తోంది" అని హరీశ్ రావు అన్నారు. బీఆర్ఎస్‌ను చచ్చిన పాముతో పోల్చడంపై హరీశ్ రావు ఘాటుగా స్పందించారు. బీఆర్ఎస్ నిజంగానే చచ్చిన పాము అయితే, కాంగ్రెస్ నేతలు నిద్రలో కూడా దాని గురించే ఎందుకు కలవరిస్తున్నారని ప్రశ్నించారు. పదకొండేళ్లుగా కేంద్రంలో అధికారంలో లేని కాంగ్రెస్ పార్టీ కూడా చచ్చిన పామేనా? అని ఆయన నిలదీశారు. టెక్నికల్‌గా రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ముఖ్యమంత్రి అయినా, ఆయన మనసంతా ఏపీ వైపే ఉందనే విషయం రాష్ట్ర ప్రజలకు స్పష్టంగా అర్థమవుతోందని అన్నారు.బనకచర్ల విషయంలో రేవంత్ రెడ్డి, చంద్రబాబు మధ్య తెరవెనుక ఒప్పందాలు జరిగాయని హరీశ్ రావు ఆరోపించారు. 2024లో ప్రజాభవన్ వేదికగా రేవంత్ రెడ్డి, బెజవాడ వేదికగా ఉత్తమ్ కుమార్ రెడ్డి గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుకు పచ్చజెండా ఊపారని అన్నారు. దీనికి కొనసాగింపుగా, 2024 నవంబర్ 15న, ఆ తర్వాత డిసెంబర్‌లోనూ ఏపీ సీఎం చంద్రబాబు బనకచర్ల ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌కు లేఖలు రాశారని, ఈ లేఖలన్నీ బయటకు వచ్చినా రేవంత్ రెడ్డి మౌనంగా ఉన్నారని దుయ్యబట్టారు.ఈ కుట్రను తాను ఈ ఏడాది జనవరి 24న ప్రెస్ మీట్‌లో బయటపెట్టానని, ఆ తర్వాతే తెలంగాణ ప్రభుత్వం తరఫున మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అంతకు ముందు తేదీ వేసి కేంద్రానికి లేఖ రాశారని హరీశ్ రావు ఆరోపించారు. బీఆర్ఎస్ చేసిన పోరాటం వల్లే బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించిన టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ (టీఓఆర్) ప్రక్రియ తాత్కాలికంగా ఆగిందని, ఇది తమ పోరాట ఫలితమేనని స్పష్టం చేశారు. అపెక్స్ కమిటీ సమావేశంలో బనకచర్ల అంశం చర్చకు రాలేదని, కేవలం సముద్రంలోకి వృథాగా పోతున్న 3 వేల టీఎంసీల నీటిపై ఇరు రాష్ట్రాలు కూర్చుని మాట్లాడుకోవాలని మాత్రమే నిర్ణయించారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డికి నదీ బేసిన్లపై కనీస అవగాహన లేదని, అహంకారంతో మాట్లాడితే ప్రజలు అధఃపాతాళానికి తొక్కడం ఖాయమని హెచ్చరించారు.

# జీఎస్టీ తగ్గింపు ఆలోచనలో కేంద్రం.. భారీగా తగ్గనున్న ధరలు

ఆదాయపన్నులో రాయితీలతో వేతన జీవులకు కొంత ఊరట కల్పించిన కేంద్ర ప్రభుత్వం, ఇప్పుడు మధ్యతరగతి, పేద ప్రజలకు మరో శుభవార్త చెప్పేందుకు సిద్ధమవుతోంది. నిత్యావసర వస్తువులపై వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) భారాన్ని తగ్గించేందుకు కసరత్తు చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.ప్రస్తుతం 12 శాతం పన్ను శ్లాబును పూర్తిగా తొలగించడం లేదా ఈ శ్లాబ్ లోని పలు వస్తువులను 5 శాతం శ్లాబులోకి మార్చడం వంటి ప్రతిపాదనలను కేంద్రం పరిశీలిస్తోంది. ఈ మార్పుల వల్ల ప్రభుత్వ ఖజానాపై సుమారు రూ. 40,000 కోట్ల నుంచి రూ. 50,000 కోట్ల భారం పడొచ్చని అంచనా. అయినప్పటికీ, ధరలు తగ్గితే వినియోగం పెరిగి, దీర్ఘకాలంలో పన్ను వసూళ్లు పెరుగుతాయని ప్రభుత్వం భావిస్తోంది. జీఎస్టీ రేట్లను హేతుబద్ధీకరిస్తామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కూడా ఇటీవల పరోక్షంగా సంకేతాలిచ్చారు.ఈ నిర్ణయం అమలైతే టూత్‌పేస్ట్, కుక్కర్లు, గీజర్లు, సైకిళ్లు, రూ. 1000 పైబడిన రెడీమేడ్ దుస్తులు, రూ. 500-1000 మధ్య ధర ఉండే పాదరక్షలు వంటి అనేక వస్తువుల ధరలు గణనీయంగా తగ్గుతాయి. అయితే, ఈ ప్రతిపాదనకు పంజాబ్, కేరళ, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతున్నట్లు తెలుస్తోంది. జీఎస్టీకి సంబంధించిన ఏ మార్పులకైనా జీఎస్టీ కౌన్సిల్ ఆమోదం తప్పనిసరి.ఈ నెలాఖరులో జరగనున్న 56వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో ఈ అంశంపై చర్చకు వచ్చే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. కౌన్సిల్‌లో రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం కుదిరితేనే సామాన్యుడికి ఈ ఊరట దక్కనుంది.

# మేడారం జాతర తేదీలు ఖరారు..

కోట్లాది మంది భక్తులు ఆరాధించే వనదేవతలు సమ్మక్క, సారలమ్మల జాతరకు ముహూర్తం ఖరారైంది. ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరుగాంచిన మేడారం మహాజాతర-2026 తేదీలను పూజారుల సంఘం అధికారికంగా ప్రకటించింది. వచ్చే ఏడాది జనవరి 28 నుంచి 31 వరకు నాలుగు రోజుల పాటు ఈ మహా వేడుకను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్టు తెలిపింది.ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారంలో ఈ జాతర జరగనుంది. పూజారులు ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం జనవరి 28వ తేదీన సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులు గద్దెలపైకి చేరుకుంటారు. దీంతో జాతర అధికారికంగా ప్రారంభమవుతుంది. మరుసటి రోజు అంటే జనవరి 29న, జాతరలో అత్యంత కీలక ఘట్టమైన సమ్మక్క తల్లిని చిలకలగుట్ట నుంచి గద్దెలపైకి తీసుకువస్తారు.జనవరి 30వ తేదీన భక్తులు తమ మొక్కులను చెల్లించుకోవడానికి పూర్తి రోజు కేటాయించారు. లక్షలాది మంది భక్తులు అమ్మవార్లను దర్శించుకుని బంగారం (బెల్లం), పసుపు, కుంకుమ, చీరలు సమర్పించి తమ భక్తిని చాటుకుంటారు. ఇక చివరి రోజైన జనవరి 31న అమ్మవార్లు తిరిగి వనప్రవేశం చేయడంతో ఈ మహాజాతర ముగుస్తుందని పూజారుల సంఘం తమ ప్రకటనలో స్పష్టం చేసింది. ఈ తేదీల ప్రకటనతో తెలంగాణ ప్రభుత్వంతో పాటు వివిధ రాష్ట్రాల్లోని భక్తులు జాతర ఏర్పాట్లకు సిద్ధమయ్యేందుకు మార్గం సుగమమైంది.

# చంద్రబాబును కాపాడాలి.. కేసీఆర్ ను తిట్టాలి..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ (పీపీపీ) ఒక ప్రహసనమని, అందులో కొత్తదనం ఏమీ లేదని బీఆర్ఎస్ నేతలు విమర్శించారు. కేవలం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను నిందించడం, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని కాపాడటమే రేవంత్ పని అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆరోపించారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.బనకచర్ల ప్రాజెక్టుపై ప్రభుత్వం యుద్ధం ప్రకటిస్తుందని ఆశిస్తే, అందుకు భిన్నంగా పాత పాటనే పాడారని గంగుల ఎద్దేవా చేశారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ పేరుతో లక్షల రూపాయల ప్రజాధనాన్ని వృథా చేశారని మండిపడ్డారు. ఈ అంశంపై మాజీ మంత్రి హరీశ్ రావు వాస్తవాలను బయటపెట్టి, ప్రభుత్వాన్ని నిద్రలేపారని అన్నారు. అంతకుముందు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేవలం లేఖ రాయడంతోనే సరిపెట్టారని, సమస్య తీవ్రతను కేంద్రానికి వివరించడంలో విఫలమయ్యారని విమర్శించారు. "ప్రభుత్వం వద్ద సరైన సమాచారం లేదు. ఎంతసేపూ రోజా రొయ్యల పులుసు గురించి మాట్లాడటం తప్ప రేవంత్, ఉత్తమ్‌లకు విషయంపై పట్టు లేదు" అని గంగుల వ్యాఖ్యానించారు. కేసీఆర్ గోదావరి జలాలు వాడుకోమని చెప్పడం బనకచర్లకు అనుమతి ఇచ్చినట్టు ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు.బనకచర్ల అంశంపై చర్చించేందుకు ప్రభుత్వం వెంటనే అసెంబ్లీని సమావేశపరచాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ, "వచ్చే సోమవారమే అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయాలి. మా తరఫున హరీశ్‌రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తారు. ప్రభుత్వం తరఫున సీఎం రేవంత్ రెడ్డి లేదా మరెవరైనా ప్రజెంటేషన్ ఇవ్వాలి" అని సవాల్ విసిరారు. బనకచర్లకు కేంద్ర పర్యావరణ శాఖ అనుమతులు నిరాకరించడం బీఆర్ఎస్ సాధించిన విజయమని, ప్రాజెక్టు పూర్తిగా ఆగిపోయే వరకు తమ పోరాటం కొనసాగుతుందని గంగుల కమలాకర్ స్పష్టం చేశారు. కేసీఆర్‌ను దోషిగా నిలబెట్టాలని రేవంత్ రెడ్డి ఎన్ని ప్రయత్నాలు చేసినా అవి ఫలించవని పేర్కొన్నారుఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ, రేవంత్ రెడ్డికి బనకచర్ల ప్రాజెక్టు కన్నా కేసీఆర్‌ను లక్ష్యంగా చేసుకోవడమే ముఖ్యమైందని అన్నారు. గోదావరి ట్రిబ్యునల్ ద్వారా ఏపీకి అదనపు నీటి కేటాయింపులు సాధించుకునేందుకే చంద్రబాబు బనకచర్ల పథకానికి రూపకల్పన చేశారని ఆయన ఆరోపించారు. తెలంగాణ ప్రయోజనాలను కాపాడటానికి ప్రభుత్వం అఖిలపక్షాన్ని ఢిల్లీకి ఎందుకు తీసుకెళ్లడం లేదని ఆయన నిలదీశారు. ఈ సమావేశంలో మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే డాక్టర్ కె. సంజయ్, ఎమ్మెల్సీ ఎల్. రమణ తదితరులు పాల్గొన్నారు.

# సిగాచి కంపెనీ ప్రమాదంపై ప్రధానిది మొసలి కన్నీరు




**- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.వీరయ్య**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: జూలై 02(నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్రంలో సిగాచి కంపెనీ ప్రమాదంలో మృతి చెందిన వారికి రెండు లక్షల నష్టపరిహారం ప్రకటించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మొసలి కన్నీరు కారుస్తున్నారని దేశంలో అనేక సంఘటనలు జరిగితే పట్టించుకోని ప్రధాని సిగాచీ కంపెనీ ప్రమాదంపై స్పందించడం తెలంగాణ రాష్ట్ర రాజకీయ ప్రయోజనం కోసమేనని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య అన్నారు. బుధవారం ఆయన యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవన్లో మీడియాతో మాట్లాడారు. బిజెపి ప్రభుత్వం రద్దు చేసిన 29 కార్మిక చట్టాల కారణంగానే నేడు సిగాచి కంపెనీ బాధితులకు భరోసా లేకుండా పోయిందన్నారు. యాజమాన్యాలకు కొమ్ము కాస్తూ చట్టాలను రద్దుచేసి రెండు లక్షల నష్టపరిహారం ఇస్తున్నామని ప్రకటించడం సిగ్గుచేటు అన్నారు. బలమైన కార్మిక చట్టాలన్నింటినీ రద్దుచేసి కార్మికులకు భద్రత లేకుండా చేశారన్నారు. ఈ ప్రమాదంలో 46 మంది శవాలు మాత్రమే దొరికాయని ఇంకా సహాయక చర్యలు కొనసాగుతున్నప్పటికీ కంపెనీ ఎండి ఇప్పటి వరకు స్పందించకపోవడం సరికాదన్నారు. సంఘటన జరిగిన తర్వాత రాష్ట్ర మంత్రులు,సీఎం సంఘటన స్థలాన్ని పరిశీలించి కోటి రూపాయల ఆర్థిక సాయం యాజమాన్యం మాత్రమే చెల్లిస్తుందని చెప్పటం హాస్యాస్పదమన్నారు.ఇప్పటికైనా వెంటనే ప్రభుత్వం చనిపోయిన కార్మికులకు కోటి రూపాయలు,గాయపడి పనిచేయని వారికి యాభై లక్షలు తక్షణం చెల్లించి యాజమాన్యం నుండి ప్రభుత్వం వసూలు చేసుకోవాలని అన్నారు. కార్మికుల భద్రత విషయంలో బాధ్యత రైతంగా ఉన్న కంపెనీ ఎండిని తక్షణం అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై ప్రతిరోజు ఆరోపణలు ప్రత్యారోపణలు చేసుకోవడం వల్ల రాష్ట్ర ప్రజలకు ఒరిగేది ఏముందని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో లోపాలు ఉన్నాయని బ్యారేజీలలో నిండుగా నీరు ఉంటే పెద్ద ఎత్తున ప్రమాదాలు జరుగునని అన్నారు. నీరులేక పోవడం వల్లనే ప్రమాదాలు తప్పినాయి అన్నారు. ప్రాజెక్టులు నాసిరకంగా నిర్మించి ప్రజల సొమ్మును బుగ్గిపాలు చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విషయంపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా తక్కువ ఖర్చుతో పూర్తయ్యే అనేక ప్రాజెక్టులు ఉన్నాయని వాటిని పూర్తి చేసి రాష్ట్ర ప్రజలకు సాగు తాగునీరు అందించాలని అన్నారు. దేనికి పనికిరాని మూసి నీటిని యాదాద్రి భువనగిరి జిల్లాలో ఐదు కాలువల ద్వారా వినియోగిస్తూ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మూసీ నది నీటిని శుద్ధి చేయాలని అన్నారు. ఇప్పటికైనా ప్రత్యామ్నాయంగా గోదావరి,కృష్ణ జలాలు అందించాలని సూచించారు.బస్వాపురం ప్రాజెక్టు తక్షణం నిధులు విడుదల చేసి పూర్తి చేయాలని, గంధమల్ల ప్రాజెక్టులను పనులు వేగవంతం చేయాలని అన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు కూడా నిధులు కేటాయించి పూర్తిచేసి లిఫ్ట్ ద్వారా నారాయణపూర్,చౌటుప్పల్ వంటి మండలాలకు కృష్ణా జలాలు అందేలా ప్రభుత్వము బాధ్యత తీసుకోవాలని వీరయ్య డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్,రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ,బట్టుపల్లి అనురాధ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు,కల్లూరి మల్లేశం,దాసరి పాండు,జల్లెల పెంటయ్య పాల్గొన్నారు.

# ఐదో వార్డు లోవరి నాట్లు వేసి కాలనీ వాసులు నిరసన





హుజూర్ నగర్ జూలై 2 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ పట్టణంలోని 5 వార్డ్ నాగమయ్య గుడికి వెళ్ళే దారి బురదమయంగా మారడం తో బుధవారం కాలనీవాసులు బురదరోడ్డుపై నాట్లు వేసి నిరసన చేతెలిపారు. గతంలో సిసి రోడ్డు వేయాలని స్థానిక ప్రజా ప్రతినిధులకు, మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు. కొద్దిపాటి వర్షం వచ్చిన రోడ్ బురద మయంగా మారి కాలనీవాసులు తీవ్రం ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా స్కూల్ పిల్లలు వృద్ధులు జారి పడి ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు.మునిసిపల్ అధికారులు తక్షణమే సీసీరోడ్ వేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు యరగాని శ్రీనివాస్ గౌడ్, చిలకరాజు లింగయ్య ,గంధం శ్రీనివాస్, అష్రఫ్ అలీ, ఆత్మూరి రంగారావు, కృష్ణారెడ్డి ,మీసాల సైదులు, శ్రీనివాస్ చారి ,శ్రీనివాస్ రెడ్డి ,రామారావుబ్రహ్మచారి, ఉపేందర్ ,సర్దార్, ముసుకుల పాపిరెడ్డి,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# సేవాలాల్ సేనా సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలుగా భూక్యా. సునీత



హుజూర్ నగర్ జూలై 2 నిజం చెపుతాం న్యూస్ సేవాలాల్ సేన సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలుగా మఠంపల్లి మండలం రంగయ్య తాండకు చెందిన భూక్య సునీత బాయ్ ను నియమిస్తూ సేవాలాల్ సేన వ్యవస్థాపకులు ధారావత్ ప్రేమ్ చంద్ నాయక్ మరియు రాష్ట్ర అధ్యక్షులు అంగోత్ రాంబాబు నాయక్ సెంట్రల్ కమిటీ చిన్న బాబు నాయక్ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్ కార్యాలయంలో నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాపై నమ్మకముతో ఇంత పెద్ద బాధ్యతను అప్పగించినందుకు రాష్ట్ర కమిటీ మరియు సెంట్రల్ కమిటీ వారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను త్వరలో సూర్యాపేట జిల్లాలో అన్ని కమిటీలు వేయడం జరుగుతుందని ఆమె తెలిపారు ఈకార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# నూతన చాళుక్య గ్రాండ్ హొటల్ ప్రారంభం






**- జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అండెం సంజీవ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు.**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: జూలై 02(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక జగదేవ్ పూర్ చౌరస్తా వద్ద చాళుక్య గ్రాండ్ శ్రీ రాఘవేంద్ర ఫ్యామిలీ రెస్టారెంట్ ను యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ ప్రారంభించారు. హోటల్ యజమానులు తల్లూరు శ్రీనివాస్ శెట్టి సుభాష్ శెట్టి,అశోక్ శెట్టి బ్రదర్స్ ఆహ్వానం మేరకు ప్రారంభోత్సవంలో పాల్గొన్న గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవ రెడ్డి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి నూతన చాళుక్య గ్రాండ్, శ్రీ రాఘవేంద్ర హోటల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా హోటల్ యజమానులకు ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేసి ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. భువనగిరి పట్టణ ప్రాంతంలో ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించి వినియోగదారుల ఆదరణ పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మాయ దశరథ, పొత్నాక్ ప్రమోద్ కుమార్,చందా మహేందర్ గుప్తా, ఎ.ఐ.టి.యు.సి నాయకులు ఇమ్రాన్,వివేర హోటల్ యజమాని సద్ది వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యేల్లంల సంజీవరెడ్డి,స్థానిక వివిధ పార్టీల నాయకులు,భువనగిరి పట్టణ వ్యాపార వేత్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ పంపిణీ...





హుజూర్ నగర్ జూలై 2 నిజం చెపుతాం న్యూస్ 14వ వార్డుకు చెందిన గద్దం వెంకాయమ్మ, రాతి కింది సావిత్రమ్మకు ఇద్దరికీ కలిపి ( 66000) వేల రూపాయల చెక్కులు అందిస్తున్న పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్ 14వ వార్డు ఇంచార్జ్ కోలపుడి యోహాన్ అధ్యక్షులు మల్లికార్జున్ మాట్లాడుతూ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నియోజకవర్గంలో అర్హులైన ప్రతి పేదవాడికి సీఎం సహాయ నిధి నుంచి త్వరగా చెక్కులు వస్తున్నాయని మంత్రి ఏ నియోజకవర్గంలో లేని విధంగా హుజూర్నగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో తీర్చి దిద్దుతున్నాడని తెలంగాణ రాష్ట్రంలో సన్నబియ్యం పథకం ప్రజలందరూ సంతోషంగా సన్నబియ్యాన్ని తింటున్నారని అర్హులైన ప్రతి ఒక్కరికి అన్ని పథకాలు హుజూర్నగర్ పట్టణంలో అందుతాయని మాట్లాడారుఈ కార్యక్రమంలో పాల్గొన్నవారుపట్టణ వైస్ ప్రెసిడెంట్ 14వ వార్డు ఇంచార్జ్ కోలపుడి యోహాన్ రాతికింది వెంకన్న, సురభి రంగ, సావిత్రమ్మ, వెంకాయమ్మ, పాల్గొన్నారు

# .ఎంపీ రఘునందన్ రావును పరామర్శించిన బీజేపీ నాయకులు



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: జూలై 02 (నిజం చెపుతాం) ఎంపీ రఘునందన్ రావును పరామర్శించిన బిజెపి నాయకులు మెదక్ ఎంపీ బీజేపీ పార్టీ ఎంపీ రఘునందన్ రావు హైదరాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్, ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాదులోని యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రఘునందన్ రావు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఎంపీ రఘునందన్ రావు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్, జిల్లా సీనియర్ నాయకులు పన్నాల చంద్రశేఖర్ రెడ్డి తదితర బీజేపీ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జూలై 4 న దొడ్డి కొమరయ్య వర్ధంతిని జయప్రదం చేయండి..



**- బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు.**


నేరేడుచర్ల, జులై 2(నిజం చెపుతాం న్యూస్): తెలంగాణ తొలి అమరజీవి దొడ్డి కొమరయ్య 79వ వర్ధంతి కార్యక్రమాలను జయప్రదం చేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు.బుధవారం నాడు నేరేడుచర్ల లోని బీసీ హక్కుల సాధన సమితి కార్యాలయం శ్రీకాంతాచారి భవన్ లో నిర్వహించిన ఆ సంఘం ఆఫీస్ బేరర్స్ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటంలో ఒరిగిన తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్య అని, కొమరయ్య చేసిన ఆత్మ బలిదానంతో తెలంగాణ పోరాటానికి శ్రీకారం చుట్టినిజాం నవాబును తరిమికొట్టిన చైతన్యాన్ని మరొకసారి నేటితరం మననం చేసుకొని దేశ భవిష్యత్తును అంబానీ అదానీ కాళ్ల దగ్గర తాకట్టు పెట్టిన నేటి దుర్మార్గాలను ఎండగట్టి మతం పేరుతో కులం పేరుతో దేశాన్ని విచ్ఛిన్నం చేస్తూ కేవలం అధికారం అనుభవించాలని కుట్రతో వ్యవసాయ%ి% ధ్వంసం చేసే పరిపాలన కొనసాగిస్తున్న నేటి నయవంచకుల నిజ స్వరూపాన్ని యువత అర్థం చేసుకుని నైజామును తరిమినట్టుగా, ఈ మతోన్మాదులను కూడా దేశం నుంచి తరిమికొట్టాలని ట్రంప్ కలుస్తున్నలోవారి జీవితాన్ని వెల్లబుచుకుంటానని ఆయన అన్నారు ఈ సమావేశంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా గౌరవాధ్యక్షుడు చిలక రాజు శ్రీను జిల్లా సహాయ కార్యదర్శి కొమ్మరాజు వెంకట్, కీత సైదులు పరికె భరత్ పాల్గొన్నారు.

# డెంగ్యూ -మలేరియా పైఅవగాహన...



నేరేడుచర్ల, జులై2(నిజం చెపుతాం న్యూస్): 100 రోజుల ప్రణాళిక కార్యక్రమం నిర్వహించుటకు గాను ఆదేశించినారు. అట్టి ఆదేశాలనుసారం 31వ రోజు ప్రోగ్రాం లో భాగంగా తేది: 02.07.2025 బుదవారం నాడు నేరేడుచర్ల పురపాలక సంఘం పరిధిలోని వివిధ వార్డుల యందు డెంగ్యూ %ు% మలేరియాపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రై-డే గా పాటించవల్సినదిగా పట్టణ ప్రజలకు అవగాహన కల్పించటం జరిగినది. మురుగు కాల్వలు పూడికలు తీయించటం జరిగినది. పట్టణ పరిధిలోని నిరుపేద మహిళలను గుర్తించి సమాహభవన సంఘాలు ఏర్పాటు చేయుటకు స్ట్రీట్ వెండార్స్ లకు సి. ఐ. జీ గ్రూపులు ఏర్పాటు చేయుటకు మెప్మా, ఆర్. పి లు సర్వే నిర్వహించటం జరిగినది. 6వ వార్డు యందు నల్లా కనెక్షన్ ఆన్లైన్ కాని ఇండ్లను గుర్తించుటకు పట్టణ పరిధిలో ట్రేడ్ లైసెన్స్ ఆన్లైన్ చేయించుకోని వ్యాపార సముదాయాలను గుర్తించి వారి చేత ట్రేడ్ లైసెన్స్ కొరకు దరఖాస్తు చేయించుటకు గాను స్పెషల్ డ్రైవ్ చేపట్టటం జరిగినది. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా 8వ వార్డు నందు అవెన్యూ ప్లాంటేషన్ మొదలు పెట్టడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో కమిషనర్ అశోక్ రెడ్డి కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్. పి లు, ప్రజా ప్రతినిధులు, సంఘాల సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అధ్వానంగా రోడ్లు..పట్టించుకోని సంబంధిత అధికారులు



జన్నారం , జులై 02 , (నిజం చెపుతాం న్యూస్): మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని కొత్తపేట గ్రామంలో రోడ్లు అధ్వానంగా తయారుకావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా పట్టించుకునే నాథుడే లేడు.రోడ్ల మరమ్మత్తు , కొత్త రోడ్ల ఏర్పాటు కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు ప్రకటిస్తున్న వాస్తవంగా మాత్రం గ్రామీణ ప్రాంతాలలో ఎలాంటి మార్పులు కనిపించడం లేదు. కొత్తపేట నుండి కోలాంగూడ , రాయికుంటా వెళ్లే రహదారి బురదమయమై వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగిస్తుంది.వర్షాలు కురవడంతో వాహనాలు వెళ్లలేకపోతున్నాయని గ్రామస్తులు వాపోయారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కొత్తపేట గ్రామాన్ని మండలంలోని ఆదర్శ గ్రామంగా పరిగణించారు. పేరుకే ఆదర్శ గ్రామం.చినుకు పడితే చిత్తడిగా మారుతుందని ప్రజలు అంటున్నారు.రాజకీయ నాయకులు ఎన్నికలకు ముందు వచ్చి అది చేస్తాం ఇది చేస్తాం అంటూ ఊదరగొట్టి వస్తారు కానీ ప్రజలకు ఇలాంటి ఇబ్బందులు ఉన్నాయంటే ఏ ఒక్క నాయకుడు ఊరోళ్ల కనిపించడు అని గ్రామస్థులు అంటున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు సమస్యపై దృష్టిసారించి రోడ్లు బాగు చెయ్యాలని వేడుకుంటున్నారు.

# అంతరించిపోతున్న చిరుధాన్యాలు...

**- తరిగిపోతున్న భారతీయ వారసత్వ సంపద**

**- వాణిజ్య పంటల మోజు లో తగ్గుతున్న ఆహార పంటలు**

తలమడుగు జులై 02 ( నిజం చెపుతాం ప్రతినిధి ): భారత్ ఒకప్పుడు చిరుధాన్యాలు కేరాఫ్ అడ్రెస్స్ గా ఉండేది కానీ క్రమేణా చిరుధాన్యాలు పంటలు తగ్గిపోతున్నాయి రైతులు చిరుధాన్యాలు పంటల మీద మొగ్గు చూపడం లేదు మానవ పరిణామక్రమంలో ప్రముఖ పాత్ర పోషించిన ఈ పంటల విస్తీర్ణం ఇప్పుడు తగ్గిపోయాయి గతం లో ఈ చిరుధాన్యాలు తిన్న ప్రజలు వంద సంవత్సరాలు బ్రతికే వారు ఎంతటి కష్టం ఐన ఇట్టే చేసేవారు పోషకాహార లోపం అలసట జ్వరం ఇతర రోగాల మాట వినబడేదికాదు కారణం ఈ చిరుధాన్యాలు మహిమే మనిషికి కావాల్సిన అన్ని రకాల ప్రోటీన్లు విటమిన్లే యాంటీ ఆక్సిడెంట్ లు ఈ చిరుధాన్యాలు లలో లభించేవి చిరుధాన్యాలు సాగును పెద్ద ఎత్తులో విస్తరించాలని ఐక్యరాజ సమితి ఆహార వ్యవసాయ సంస్థ సూచిస్తుంది ప్రస్తుతం భారత్ లో కొన్ని కోట్ల మంది ప్రజలు ఆకలి తో పోషకాహార లోపం తో బాధపడుతున్నారు కొందరు ప్రాణాలు విడుస్తున్నారు ,రోజురోజకి మనిషి శక్తి క్షీణిస్తూ కొత్త కొత్త రోగాల బారిన పడుతున్నాడు దానికి వాతావరణ కలుషితం ఒకటి మరొక్కటి ముఖ్యమైన అంశం తాను తినే తిండిలో చిరుధాన్యాల కు ఆస్కారం ఇవ్వకపోవడం అంతే కాకుండా భారత్ ఆహార భద్రత సవాళ్ళను సమర్ధవంతంగా ఎదుర్కోవాలంటే ఈ చిరుధాన్యాలు పంట సాగు పెద్ద ఎత్తున విస్తీర్ణం అవ్వాలి అలాగే అందరికి అందలి



కొత్త రకాలైన చిరుధాన్యాలు వంగడాలు వస్తున్నా చాలామంది రైతులు వాటి వైపు కన్నెత్తి చూడడం లేదు నెల రకం ఏదయినా తక్కువ నీటి వినియోగం తో పండించే రాగులు సజ్జలు జొన్నలు అరికెల సమలు దేశం లో గల చిన్న రైతులకు మేలు చేకూరుస్తాయి అలాగే మన దేశం లో పెరుగుతున్న జనాభా కు పోషక విలువలు అందించడం లో మనకు సహాయ పడతాయి ప్రస్తుతం దేశంలోని బాల్యం నిరసించిపోతుంది దీనికి విరుగుడు బాల్యం నుంచే చిరుధాన్యాలను పిల్లలకు వివిధరకాలుగా భోజన సమయం లో అందించాలి అలాగే ఈ పంటలు పండించే వారికీ పండించాలని ఉత్సాహం ఉన్న రైతులకు ప్రభుత్వాలు మేలైన వంగడాలను తగిన యంత్రాలను అందిస్తూ స్థిరమైన మార్కెటింగ్ ఇస్తూ లాభదాయకంగా చెయ్యాలి దీనిపై రైతులకు అవగాహనా సదస్సులు రైతులతో సమావేశాలు చిరుధాన్యాల ప్రదర్శనలు మౌలిక సదుపాయాలు కల్పిస్తూ అవసరం అయినా ఆర్థిక వనరులు చేకుర్చాలి అని పలువురు అభిప్రాయం

### ప్రమోద్ రెడ్డి. మండల వ్యవసాయ అధికారి



రైతులకు అవగాహనా కల్పిస్తున్నము రైతులు వాణిజ్య పంటలే కాకుండా ఈ చిరు ధాన్యల పంట వైపు కూడా దృష్టి సారించాలి వీటికి కూడా మార్కెట్ లో మంచి డిమాండ్ ఉంది ఒకవేళ చిరు ధాన్యలు పండించాలి అనుకునే రైతులకు మా తరపున అన్ని రకాల సహాయం సహకారం అందిస్తాం. మా వ్యవసాయ అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారు

### డాక్టర్ వంశీ కృష్ణ. నేషనల్ హెల్త్ మిషన్ జిల్లా అధికారి



ప్రస్తుతం ఉన్న కాలం లో చిరుధాన్యలు మనిషి కీ చాలా అవసరం రోజు రోజుకీ కొత్త కొత్త వైరస్ రోగాలు వస్తున్నందున మనం తీసుకునే రోజు వారి ఆహారం లో తప్పకుండ కొంత భాగం లో చిరు ధాన్యలు ఉండేలా చుసుకోవాలి మనిషి ఆరోగ్యాన్ని ఆయుష్షు ను పెంచే విద్యమైన ఔషాదం గా తృణ ధాన్యలు పని చేస్తాయి మనిషి జీవన ప్రమాణాల మీదనే అయన ఆరోగ్యం ఆధారపడి ఉంటుంది

# ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ మేళా ఆయిల్ పామ్ గెలల కోత పండగ మహోత్సవంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్


ఊర్కొండ న్యూస్ 02 నిజం చెబుదాం నాగర్ కర్నూల్ జిల్లా ఉరుకొండ మండలం ఈరోజు ఊరుకొండ మండలంలోని మాదారం గ్రామనికి చెందిన రైతు నీల శ్రీకాంత్ %ం/శీ% వెంకటయ్య తన వ్యవసాయ క్షేత్రంలో 10.19 ఎకరాల విస్తీర్ణంలో మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ కార్యక్రమం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ చేతుల మీదుగా చేపట్టడం జరిగింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సోదరులు వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ పంటను సాగు చేసుకోవాలని, నెల నెల స్థిరమైన ఆదాయం ఆయిల్ పామ్ తో సాధ్యం, నీటి వినియోగం ఎక్కువగా ఉన్న పంటలవైపు రైతులు మరలకుండా ఆయిల్ పామ్ సాగుకు ప్రోత్సాహకాలు అందజేస్తున్నారు అని సూచించడం జరిగింది అంతేకాకుండా ఒక ఎకరం వరి సాగు చేసే నీటితో మూడు నుంచి నాలుగు ఎకరాల ఆయిల్ పామ్ సాగును చేపట్టొచ్చని తెలిపారు. పంట నాలుగో సంవత్సరం నుండి కాపు కొచ్చి 30 సంవత్సరాల వరకు దిగుబడి ఇస్తుందని తెలిపారు .అకాల వర్షాలు గాని వడగండ్లు గాని ,కోతుల బెడద, పందుల బెడద ఈ పంటపై ప్రభావం చూపదు కావున ఆసక్తిగల రైతు సోదరులు ఆయిల్ పామ్ పంటను సాగు చేసుకోవాలని కోరారు.అదేవిధంగా మాదారం గ్రామంలో పామాయిల్ నాటి మూడు సంవత్సరాలు పూర్తి చేసుకుని




తొలిసారిగా ఆయిల్ ఫామ్ మొదటి పంట గెలలను మలే కృష్ణ రెడ్డి %ం/శీ% ప్రతాప్ రెడ్డి గారి వ్యవసాయ క్షేత్రంలో జిల్లా కలెక్టర్ గారిచే కోయడం జరిగింది. ఇప్పటివరకు జిల్లాలో 7036 ఎకరాలకు ఆయిల్ పామ్ సాగు అయింది .ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎం వెంకటేశం.కల్వకుర్తి ఉద్యాన శాఖ అధికారి %ఎ%.మహేశ్వరి ఎమ్మార్వో , అగ్రికల్చర్ ఆఫీసర్,ప్రీ యూనిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సాంకేతిక నిర్వాహకుడు ఫణి కుమార్ జోనల్ మేనేజర్ , క్లస్టర్ అధికారీ %ఎ%. మహేష్, క్లస్టర్ అధికారులు, ఊరుకొండ మండలం రైతులు పాల్గొనడం జరిగింది.,

# ఎస్. జె. డబ్ల్యూ. హెచ్. ఆర్. సి ఆధ్వర్యంలో అన్నధాన కార్యక్రమం

శేర్లింగంపల్లి జూలై 2 బుధవారం( నిజం చెపుతాం న్యూస్ )- డా. వై. ఆర్. ఆర్. మోహన్ రావు ( రాజు ) సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చీఫ్ సెక్రటరీ డా. వై. ఆర్. ఆర్. మోహన్ రావు ( రాజు ) గారి పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్ లోని కస్తూరిబా ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన్ రావు మాట్లాడుతూ తమ జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ గారి ఆదేశాల మేరకు అనాథ పిల్లలకు అన్నధాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. తాము ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని అందులో భాగంగా నేడు ఈ అన్నధాన కార్యక్రమం ఏర్పాటు



చేయడం జరిగిందని పేర్కొన్నారు. అంతేకాకుండా ఈనెలలో ఉచిత మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరుగుతోందని ప్రకటించారు. అనంతరం మోహన్ రావును జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డా. వై. ఆర్. ఆర్. మోహన్ రావు కుటుంబ సభ్యులు, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు

పాలేరు, జూన్ 02 ( నిజం చెప్తా న్యూస్ ) మంగళవారం పాలేరు నియోజక వర్గం నేలకొండపల్లి మండల కేంద్రంలో గల పొంగులేటి క్యాంప్ ఆఫిసులో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సిఫారసు తో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు చేతుల మీదగా నాచేపల్లి గ్రామానికి చెందిన సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులు 1).రేగళ్ల వినోద్ కు రూ. 50,000/- లు, 2). కోమ్ము వీరబాబు కు రూ. 34,000/- వేల రూపాయల చెక్కులను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శాఖమూరి రమేష్, జిల్లా నాయకులు నెల్లూరి భద్రయ్య, మామిడి వెంకన్న, జెర్రిపోతుల సత్యనారాయణ, కొడాలి గోవిందరావు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజని, నాచేపల్లి గ్రామశాఖ అధ్యక్షులు ముంద్రా నాగ ప్రసాద్, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



**పాలేరు, జూన్ 02 ( నిజం చెపుతాం న్యూస్ )**

01- 07- 2025 న పాలేరు నియోజక వర్గం నేలకొండపల్లి మండల కేంద్రంలో గల పొంగులేటి క్యాంప్ ఆఫిసులో మన పాలేరు అభివృద్ధి ప్రధాత, పేదలపాటి పెన్నిధి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సిఫారసు తో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను, మంత్రి క్యాంప్ కార్యాలయం ఇంచార్జి తుంబూరి దయాకర్ రెడ్డి సూచనలతో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు చేతుల మీదగా నేలకొండపల్లి మండలంలో సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కులను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొడాలి గోవిందరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శాఖమూరి రమేష్, జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, జిల్లా నాయకులు నెల్లూరి భద్రయ్య, మామిడి వెంకన్న, జెర్రిపోతుల సత్యనారాయణ, కుక్కల హనుమంతరావు, కోర్లకుంట నాగేశ్వరావు, ఈవూరి శ్రీనివాసరెడ్డి, బచ్చలకూర నాగరాజు, జెర్రిపోతుల అంజనీ, మంకేనా వెంకటేశ్వరావు, గురవయ్య, మైసా శంకర్, ముంద్రా నాగ ప్రసాద్, గుండా బ్రాహ్మం, కొండబాల రాంబాబు, రాయపూడి నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.







# గ్రామ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుల శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

పాలేరు, జూన్ 02 ( నిజం చెపుతాం న్యూస్ ) జూలై రెండవ వారంలో ఖమ్మంలో జరిగే గ్రామ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుల శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్ కిసాన్ కాంగ్రెస్ శ్రేణుల ను కోరారు సంజీవరెడ్డి భవన్లో మంగళవారం నాడు జరిగిన విలేఖ రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కిసాన్ కాంగ్రెస్ ను గ్రామీణ ప్రాంతం నుండి బలోపేతం చేయడంలో భాగంగా ఈ ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఇందులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏ విధంగా మేలు చేస్తున్నది, గత టీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను ఏ విధంగా మోసం చేసినది, కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా రైతులకు ఏం చేయాలి, పంట మార్పిడి విధానం, రుణమాఫీ, రైతు భరోసా, వ్యవసాయంత్రీకరణ, జిల్లాలో పామాయిల్ సాగు పెంపుదల, కల్తీ విత్తనాలు ఎరువులు మొదలైన ఇంకా అనేక రకాల రైతు సంబంధించిన వ్యవహారాలపై అవగాహన కల్పిస్తారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవిన్యూ మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర



వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకేట అన్వేష్ రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థల చైర్మన్ శ్రీ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొంటారు. కావున జిల్లాలోని అన్ని గ్రామ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు తప్పకుండా పాల్గొనాలని కోరారు. ఇంకా ఈ విలేఖరుల సమావేశంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొంటెముక్కల నాగేశ్వరరావు, కోటేరు నర్సిరెడ్డి, మూడుముంతల గంగరాజు యాదవ్, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# సభ స్థలాన్ని పరిశీలించిన మీనాక్షి నటరాజన్ మరియు రాష్ట్ర మంత్రులు

పాలేరు, జూలై 02 ( నిజం చెపుతాం న్యూస్) మంత్రులుఈ నెల 4న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరగనున్న కాంగ్రెస్ పార్టీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ సభ ఏర్పాట్లను బుధవారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ , డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క , సహచర మంత్రులు, ఎం.పి, ఎమ్మెల్యేలు, కార్పోరేషన్ ఛైర్మన్లు మరియు పార్టీ నాయకులతో కలిసి పరిశీలించడం జరిగింది. దేశంలోనే తొలిసారిగా గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షులతో పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నేరుగా సమావేశం కానున్నారు. ఇంత గొప్ప సభను విజయవంతం చేయాల్సిన బాధ్యత గ్రామ, మండల, జిల్లా అధ్యక్షులు,



ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, పార్టీ నేతలపై ఉంది అని అన్నారు.

# ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గే సభకు తరలిరావాలి





**- రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..**

పాలేరు, జులై 02 ( నిజం చెపుతాం న్యూస్ )02.07.2025 ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 4 న హైదరాబాద్ లోని ఎల్బి స్టేడియంలో నిర్వహించే ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గే బహిరంగ సభకు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఖర్గే బహిరంగ సభను విజయవంతం చేసేందుకు పార్టీ బాధ్యులు, కార్యకర్తలు,తరలిరావాలన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# పాశ మైలారం లోని శిగాచి ఇండస్ట్రీ లో జరిగిన విషాదకరమైన పారిశ్రామిక ప్రమాద ప్రదేశాన్ని సందర్శించిన కాంగ్రెస్ నాయకులు





సంగారెడ్డి జూలై 2 బుధవారం( నిజం చెపుతాం న్యూస్ ) ఏఐసీసీ తెలంగాణ ఇన్చార్జ్ శ్రీమతి మీనాక్షి నటరాజన్ టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ తెలంగాణ రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహా పాస మైలారంలోని శిగాచి ఇండస్ట్రీలో జరిగిన విషాదకరమైన పారిశ్రామిక ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని సందర్శించారు వారు క్షేత్రస్థాయిలో పరిస్థితిని సమీక్షించి విపత్తు నిర్వహణ అధికారుల నుండి వివరణాత్మక నివేదికలను కోరారు బాధితుల కుటుంబాలకు నాయకులు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు మరియు ఈ సంఘటనలో బాధిత వారికి అన్ని విధాలుగా సహాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు

# అనంత రామ్ నగర్ లో నూతన కమిటీని సన్మానించిన అంబర్ పెట్ నియోజకవర్గ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ మరియు డివిజన్ కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్



అంబర్పేట్: జులై 02( నిజం చెపుతాం )ఈ సందర్భంగా ఎమ్మెల్యే డివిజన్ కార్పొరేటర్ తో కలిసి అనంత రామ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని అభినందించి వారిని సన్మానించడం జరిగింది,ఈ సందర్భంగా కాలనీ ప్రజలు ఇటీవల అనంత రామ్ నగర్ లో నూతన పార్క్ ఏర్పాటు చేయడంతో ఎమ్మెల్యేకి కార్పొరేటర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు,పార్క్ ఏర్పాటుతో ఒక మంచి ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడిందని స్థానికులు ఎమ్మెల్యే ని కొనియాడారు, మరియు అనంత రామ్ నగర్ లో నూతన డ్రైనేజీ లైన్లు,నూతన సామాజిక భవనం,సీసీ కెమెరాలు ఏర్పాటు చేయవలసిందిగా ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకురావడం జరిగిందిఈ సందర్భంగా ఎమ్మెల్యే హార్టికల్చర్ సిబ్బంది శ్రీధర్,లక్ష్మణ్ ని శాలువాతో సన్మానించడం జరిగింది,ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షులు మహిపాల్ గౌడ్, శ్రీమతి నళిని,ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్, ప్రధాన సహాయదారుడు గోపాల్ గౌడ్, కార్య నిర్వాహక కార్యదర్శులు మరియు బిఆర్ఎస్ నాయకులు ప్రవీణ్ ముదిరాజ్,సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు

# ఏషియన్ పెయింట్స్ ట్రాక్టర్ ఎమల్షన్గృహ శోభ పేరుతో ప్రత్యేక కలర్డ్ గైడ్ ప్రారంభం



– నటి ప్రేమి విశ్వనాథన్, పల్లవి రామిశెట్టి

సోమాజిగూడ జులై 2(నిజం చెప్తాం): ఏషియన్ పెయింట్స్ ట్రాక్టర్ ఎమల్షన్ గృహశోభపేరుతో ఒక విభిన్నమైన కలర్డ్ గైడును ప్రారంభించింది. ఈ సందర్భంగా బుధవారం రోజు తాజ్ కృష్ణ లో జరిగిన విలేఖరుల సమావేశంలో ఏషియన్ పెయింట్స్ లిమిటెడ్ డైరెక్టర్, సీఈఓ అమిత్ సింగ్లే మాట్లాడుతూ, ఏషియన్ పెయింట్స్లో రంగు అనేది కేవలం అలంకరణ అంశంగా మాత్రమే చూడమన్నారు. భావోద్వేగపూరితంగా, సాంస్కృతికంగా కూడా భావిస్తామన్నారు. ట్రాక్టర్ ఎమల్షన్ గృహశోభ ద్వారా మరింత అర్థవంతంగా మార్చామన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రజలకు ఇది ఒక సన్నిహిత గైడ్గా ఉంటుందన్నారు. ప్రతిరోజూ చూసే పాత్రలు, ప్రదేశాల ఆధారంగా తమ ఇళ్లను ఊహించుకునే విధంగా ఉపయోగపడుతుందని తెలిపారు. రంగుల ఎంపికను సులభంగా మార్చేందుకు ఇది దోహదం చేస్తుందన్నారు. సాంస్కృతిక మూలాలపై ఆధారపడిన మా ఆవిష్కరణల ద్వారా డెకర్ను ప్రజలందరికీ చేరువ చేయాలన్న ప్రయత్నానికి కొనసాగింపు అన్నారు. ఈ గైడ్ ప్రజల ఆదరణ పొందిన తెలుగు సీరియల్స్లో కనిపించే ఇంటి రంగుల ఆధారంగా రూపొందించారు. 80 ఏళ్లుగా భారతీయుల ఇళ్ల అందాన్ని పెంపొందిస్తూ వస్తున్న ఏషియన్ పెయింట్స్ ఈ గృహశోభ ద్వారా తెరపై కనిపించే ఇళ్ల వాస్తవిక రంగులను ప్రతి ఇంటిలోకి తీసుకొస్తుంది. తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఈ గైడ్ వినోదాన్ని, ఇంటి అలంకరణను ప్రతి ఇంటికి సరికొత్త శోభను తీసుకొస్తుంది. ట్రాక్టర్ ఎమల్షన్ గృహశోభ అనేది ఎంతో కష్టపడి రూపొందించిన ప్రత్యేక రంగుల గైడ్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏషియన్ పెయింట్స్ సీఈఓ అమిత్ సింగ్లే, సీరియల్ నటి మణులు ప్రేమి విశ్వనాథన్, పల్లవి రామిశెట్టి పాల్గొన్నారు

# శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం





శేర్లింగంపల్లి జూలై 2 బుధవారం( నిజం చెపుతాం న్యూస్ ) కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకుల ముఖ్య సమావేశం నిర్వహించడం జరిగింది శుక్రవారం అనగా జూలై 4-07-25 నాడు ఎల్బీ స్టేడియంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అదే షానుసారం జై బాపు, జై సమిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గ్రామస్థాయి పార్టీ అధ్యక్షుల సమ్మేళనం పేరుతో ఏర్పాటు చేయు భారీ బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున కరిగే హాజరు కానున్నారు ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకై రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మరియు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్ అధ్యక్షతన నియోజకవర్గస్థాయి కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఏఐసిసి మెంబర్ మొహమ్మద్ బషీరుద్దీన్, రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ షేక్ కాజా పాషా, మహమ్మద్ జలీల్, సయ్యద్ ఇస్మాయిల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు డివిజన్ మహిళా అధ్యక్షురాలు, యూత్ కాంగ్రెస్ నాయకులు మైనార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఏడాది కాలంగా ఇదే మా పాలసీ: సీఎం చంద్రబాబు

తన నియోజకవర్గమైన కుప్పాన్ని దేశంలోనే ఒక ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు. బుధవారం నాడు కుప్పంలో పర్యటించిన ఆయన, 'స్వర్ణ కుప్పం' ప్రాజెక్టులో భాగంగా పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో మాట్లాడుతూ, విద్యుంసానికి గురైన రాష్ట్రాన్ని తిరిగి వికాసం వైపు నడిపిస్తున్నామని స్పష్టం చేశారు.కుప్పం నియోజకవర్గ ప్రజల చిరకాల స్వప్నమైన హంద్రీనీవా నీళ్లను ఈ ఏడాదిలోనే అందిస్తామని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. రూ. 3,890 కోట్ల వ్యయంతో హంద్రీనీవా పనులను పూర్తి చేసి, నియోజకవర్గంలోని చివరి ఆయకట్టు వరకు సాగునీరు పారిస్తామని తెలిపారు. "అభివృద్ధి చేసే వారికే సంక్షేమం గురించి మాట్లాడే హక్కు

# అక్రమ బోర్ల పై శేరిలింగంపల్లి ఎమ్మార్వో కి పిర్యాదు...



శేరిలింగంపల్లి, జులై 02 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – అక్రమ బోర్ల ద్వారా నడుస్తున్న వాటర్ ప్లాంట్ లను తొలిగించాలి... నీటి వ్యాపారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.. మక్త మహబూబ్ పేట్ గ్రామం లో అక్రమంగా బోర్లు వేసి నడిపిస్తున్న వాటర్ ప్లాంట్ లను తొలిగించి, నిర్వాహకుల పై కఠిన చర్యలు తీసుకోవాలనీ కోరుతున్నాము అని మక్తా ప్రజలు శేరిలింగంపల్లి ఎమ్మార్వో కి లిఖిత పూర్వకంగా పిర్యాదు చేసారు. మక్తా గ్రామంలో కొంతమంది అక్రమంగా బోర్లు వేసి వాటర్ ప్లాంట్ ల ద్వారా నీటిని అమ్ముకుంటూ వ్యాపారం చేస్తూ దర్జాగా నీళ్లు అమ్మడం ద్వారా గ్రామంలోనీ ఇండ్లల్లో ఉన్న బోర్లు ఎండి పోయి నీటికి చాలా ఇబ్బందులు కలుగుతున్నాయనే విషయాన్ని గతంలో తమ దృష్టికి అనేక సార్లు తీసుకువచ్చామని, తమ సిబ్బంది వారి పై చర్యలు తీసుకోకొక పోగా వారికీ కొమ్ము కాస్తూ పిర్యాదు చేసిన విషయాన్ని అక్రమధారులకు తెలియజేస్తున్నారు. గ్రామంలో గతంలో కొందరు అక్రమంగా వేల ఫీట్ల లోతులో బోర్లు వేసి నీటి వ్యాపారం చేయడం వల్ల, తమ ఇండ్లలో బోర్లు ఎండిపోతున్నాయి. ఇలా అనేక చోట్ల ప్లాంట్ లున్నాయి. బోర్లను తొలిగించి, వాటర్ ప్లాంట్ లు నడిపిస్తున్న వారి పై కఠిన చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలి. ఈ విషయం పై గతం లో ఎన్ని సార్లు పిర్యాదులు చేసిన అధికారులు పట్టించుకోవడం లేధు. ఇప్పుడు కూడా చర్య తీసుకోకపోతే ఉన్నతాదికారుల దృష్టికి తీసుకు పోయి, స్థానిక అధికారుల పై పిర్యాదు చేస్తామని. లేని యెడల ఎమ్మార్వో కార్యాలయం ముందు ప్రజా సంఘాల ప్రతినిధులు, ప్రజల తో కలిసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల పట్టివేత

**- సీఐ వేణుగోపాల్ రావు..**



మాద్గుల జులై 02 (నిజం చెపుతాం):మాద్గుల పోలీసు సిబ్బంది మంగళవారం రాత్రి 08:00 గంటల సమయంలో రాజీవ్ నగర్ తండా గ్రామ శివారులో గస్తీ నిర్వహిస్తుండగా మూడు ట్రాక్టర్ లు అనుమానస్పదంగా వాళ్లకు ఎదురుగా రావడంతో అట్టి ట్రాక్టర్ లను ఆపి పరిశీలించగా ఆ ట్రాక్టర్ యొక్క ట్రాలీ నందు ఇసుక నింపబడి ఉన్నది. అట్టి ఇసుక అనుమతుల గురించి డ్రైవర్ లను అడగగా వారి వద్ద ఎటువంటి అనుమతులు లేవని తెలిపారు. ఇసుకను రాజీవ్ నగర్ తండాలోని చిన్న వాగు నుంచి దొంగతనంగా తీసుకొస్తున్నామని చెప్పారు. అట్టి ట్రాక్టర్ల నెంబర్లను పరిశీలించగా టీఎస్ 07యు సి5617, టీజీ 07 ఆర్ టిఆర్ 6575, టీఎస్07 ఈఎం 4383 గా ఉన్నాయి.వారి వివరాలు అడగగా కొర్ర రాజు, కొర్ర బాలు,కొర్ శివ,కొర్ర చంద్రకళ, కొలుకులపల్లి గ్రామానికి చెందిన మరేపల్లి శ్రీను అని తెలిపినారు.ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను దొంగతనముగా రవాణా చేస్తున్న వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మాద్గుల సర్కిల్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ రావు తెలిపారు.

# పేదవారి గుడిసెకు 3 లక్షలు చెల్లించి బలవంతంగా కాలిచేపిస్తున్న కబ్జాదారులు

**-బసవ తారక్ నగర వాసులకు అండగా ఉంటాము - బీసీ కులాల సంక్షేమ సంఘం సభ్యులు.**



శేరిలింగంపల్లి, జులై 02 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – బలవంతుడు అనుకుంటే ఏదైనా సాధ్యమే అనడానికి ఇదో ప్రత్యక్ష నిదర్శనంగా నిలుస్తుంది. పేదలు నివశిస్తున్న విలువైన స్థలం పై కబ్జా ధారులు కన్ను పడింది. అంతే శరవేధంగా దాన్ని దక్కించుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం లో గల గచ్చిబౌలి డివిజన్ లోని గౌలిదొడ్డి బసవ తారక నగర్ లో గత 40 సంవత్సరాలుగా వివిధ జిల్లాల నుండి ప్రజలు వలస వచ్చి గుడిసెలు వేసుకొని కూలి నాలి పనులు చేసుకుంటూ నివసిస్తున్నారు. వీరికి ప్రభుత్వం కొన్నిరకాల సౌకర్యాలు కూడా కల్పించింది. మీటర్లు, ఓటర్ ఐడి కార్డులు, ఆధార్ కార్డులు ఇక్కడే ఉన్నాయి.గత కొన్ని సంవత్సరాలనుండి ఇక్కడే నివసిస్తున్న వీరి గుడిసెలపై కొందరి కబ్జాదారుల కన్నుపడింది. వీరిని ఇక్కడ నుండి తరలించి కబ్జా చేయాలనీ వీరిపై తరుచు దాడులు చేస్తున్నారు.బిఆర్ఎస్ ఆయా%శీ% లో......గత బిఆర్ఎస్ ప్రభుత్వ ఆయా%శీ% లో దౌర్జన్యంగా కాళి చేయాలనీ చూడగా ప్రతిపక్షాలు గుడిసె వాసులకు అండగా ఉండడం తో వెనక్కు తగ్గారు. మళ్ళీ సారి ఇలాగే చేయాలని చూడగా వారు తీవ్ర%శీ%గా వ్యతిరేకించగా డబుల్ బెడ్ రూమ్ లు కేటాయిస్తామని కొందరిని తరలించారు. ఇప్పుడు తాజాగా మిగిలిన వారిని కూడా కాళి చేయించేందుకు స్థానిక నాయకులను అడ్డం పెట్టుకొని గుడిసెకు 3 లక్షల చొప్పున చెల్లిస్తాం, లేదంటే అదికూడా దక్కదంటూ బె దిరింపులకు దిగడం తో చేసేదేమి లేక కొందరు అవి తీసుకొని వెళ్ళిపోయారు. ఇంకా మిగిలిన వారిని కూడా తీవ్ర భయాందోళనకు గురి చేస్తూ, గుడిసెలు కాళి చేసి వెళ్ళిపోవాలని ఒత్తిడి తెస్తున్నారు. వీరికి వామ పక్షాలు, బీసీ కులాల సంక్షేమ సంఘం నాయకుల మద్దతు....కోట్ల విలువ చేసే పేదల గుడిసె స్థలాలను కాజేయడానికి ప్రయత్నిస్తున్న కబ్జాదారులను అడ్డుకోవడానికి గుడిసె వాసులకు మద్దతుగా సిపిఎం, సీపీఐ పార్టీలు మద్దతు నిలువగా బుధవారం రోజు బీసీ కులాల సంక్షేమ సంఘం శేరిలింగంపల్లి అధ్యక్షులు అడ్వకేట్ రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఫెడరేషన్ అధ్యక్షులు అర్. కే. సాయన్న, సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు నర్సింగ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు కృష్ణ లు బసవ తారక్ నగర్ బస్తీని సందర్శించి వారికీ మద్దతుగా ఉంటామని తెలిపారు. మీరు ఎవరికీ భయపడకూడదని, మీకు అండగా మేముంటామని భరోసానిచ్చారు. బీసీ జె. ఏ. సి తరుపున అన్ని రకాలుగా అండగా ఉంటామని, ఎట్టి పరిస్థితి లో మీకు ఇవే స్థలాలు దక్కేవిధంగా చూస్తామని, మీ సమస్య కలెక్టర్, అర్ ఢీ ఓ, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని తెలిపారు. వెనక ఉండి నడిపిస్తున్న కబ్జా దారుల ఆటలు సాగవని, అలాంటి దురాలోచనను కబ్జా ధారులు విరామించుకోవాలని హెచ్చరించారు.

# మాడుగుల మండల ఫోటోగ్రఫీ అధ్యక్షుడిగా ప్రకాష్ గౌడ్ ఎన్నిక...



మాడుగుల జులై2 (నిజం చెపుతాం):మాడ్గుల మండల ఫోటోగ్రాఫర్ %ఽ% వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ కార్యవర్గాన్ని రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు లింగాల శివలింగం గౌడ్ కడ్తాల్హో అధ్యక్షుడు శ్రీశైలంహో యూనియన్ సభ్యుల సమక్షంలో మండల కేంద్రమైన మాడ్గులలో మండల కమిటీ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా మంగళవారం ఎన్నుకున్నారు.అధ్యక్షులు గా గౌని ప్రకాష్ గౌడ్ ప్రధాన కార్యదర్శిగా పందుల శంకర్ గౌడ్ కోశాధికారిగా మెట్టు మహేష్ గౌడ గౌరవ అధ్యక్షులుగా గడ్డం జంగయ్య, పాలకుర్ల శంకర్ గౌడ్ ఉపాధ్యక్షులు యాచారపు శేఖర్ గౌడ్ రెడ్డిమోని శ్రీను, పందుల శ్రీనివాస్,పులికంటి శేఖర్ లు,కార్యదర్శులుగా బొడ్డు మహేష్ నేనావత్ మోహన్ గౌరవ సలహాదారులుగా మహమ్మద్ కరీం భాయ్ కోరుకొరు శేఖర్ ను ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీని రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు తదితరులు సన్మానం చేసి అభినందించారు.

# విశ్వబ్రాహ్మణ నిత్య అన్నదాన సత్ర తొలి ఏకాదశి పర్వదినకరపత్రాల ఆవిష్కరణ

హుజూర్ నగర్ జులై 2 నిజం చెపుతాం న్యూస్ విశ్వబ్రాహ్మణ నిత్య అన్నదాన సత్రం కమిటీ సర్వసభ్య సమావేశం సత్రం అధ్యక్షులు కార్యదర్శ బొడ్డుపల్లి సుందరయ్యతునికి పాటిజగన్నాథ చారి అధ్యక్షతనయనిర్వహించారు ఈ సందర్భంగా మట్టపల్లిలో జరిగే విశ్వబ్రాహ్మణ నిత్య అన్నదాన సత్రం ఈనెల ఆరో తారీఖు నాడు జరిగే తొలి ఏకాదశి కరపత్రాన్ని ఆవిష్కరించటం జరిగింది అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మట్టపల్లి క్షేత్రంలో కొలువైనటువంటి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి సన్నిధిలో విశ్వబ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం నిర్వహించడం జరుగుతుంది భక్తులు దర్శనానికి వచ్చే భక్తులకు ఇబ్బంది లేకుండా భోజన వసతులు ఏర్పాటు చేస్తున్నామని అందులో భాగంగానే ఈ సంవత్సరం ఏకాదశి పండుగ ఘనంగా నిర్వహిస్తామని ఈ పండక్కి విశ్వబ్రాహ్మణ సోదరులు సుమారు 400 మంది వస్తారని వాళ్లకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వసతులు ఏర్పాటు చేస్తామని తెలియజేశారు ఇంకా ఎవరైనా దాతలు సహాయ సహకారాలు



అందించాలంటే కమిటీ వారిని సంప్రదించవలసిన కోరారు ఈ కార్యక్రమంలో కోశాధికారి కొండ త్రయంబకాచారి. ఉపాధ్యక్షులు చేపూరి నరసింహ చారి నాసరయ్య చారి ములుగు విష్ణుమూర్తి నవీను వెంకటాచారి వంశీకృష్ణ ముత్తయ్య చారి శ్రీనివాసచారి తదితరులు పాల్గొన్నారు

# శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయ నిర్మాణ కమిటీ ఏర్పాటు

గరిడేపల్లి జులై 2(నిజం చెపుతాం) బుధవారం రోజు గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవం శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయ నిర్మాణం కోసం గౌడ కుల పెద్ద గౌడ్ ధర్మయ్య గౌడ్, ఉపపెద్ద గౌడ్ వీరబాబు గౌడ్ సమక్షంలో సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గరిడేపల్లి ప్రధాన రహదారి ప్రక్కన నూతనంగా ఆలయ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. గౌడ కులస్తులు ప్రతి కుటుంబం నుండి ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ కుల పెద్దలు, నిర్మాణ కమిటీ, గౌడ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# సుధా బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**సుధా బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్-**

కోదాడ, జూలై 02 ( నిజం చెపుతాం)సుధా బ్యాంక్ అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ అన్నారు. బుధవారం కోదాడ శాఖ ఆవరణలో ఏర్పాటు చేసిన రుణ మేళా కార్యక్రమాన్ని బ్యాంక్ అధికారులతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఖాతాదారుల సంక్షేమం కొరకు తక్కువ వడ్డీకి అనేక రుణ పథకాలు అందిస్తున్నామని ఓపెన్ ప్లాట్లు, అపార్ట్మెంట్లు, ఇంటి విస్తరణకు, విద్యా, వ్యాపార, గృహ బంగారం, వాహన రుణాలు, వర్కింగ్ క్యాపిటల్ రుణాలు, గిడ్డంగి సర్టిఫికెట్ల రుణాలతో పాటు చిన్న తరహా పరిశ్రమలు స్థాపించుకొని ఉపాధి మార్గాలను పొంది ఆర్థికంగా స్థిరపడాలన్నారు. సుధా బ్యాంక్ తక్కువ వడ్డీకే అందిస్తున్న




రుణాలను కోదాడ పట్టణ మరియు పరిసర ప్రాంతాల ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో సుధా బ్యాంకు కోదాడ బ్రాంచ్ మేనేజర్ చెన్నూరు. రవికుమార్,బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# స్వామివారిని దర్శించుకున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య





యాదగిరిగుట్ట,జులై 2(నిజంచెపుతాం)యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని సాంఘిక సంక్షేమ శాఖ, ఉమ్మడి నల్లగొండ ఇన్చార్జ్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య బుధవారం దర్శించుకున్నారు. అర్చకులు,అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ప్రధాన ఆలయంలో స్వామి అమ్మవాలను దర్శించుకుని, మొక్కులు చెల్లించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ముఖమండపంలో అర్చకులు వేద ఆశీర్వచనం అందించగా,ఈవో వెంకట్రావు స్వామి వారి చిత్రపటం,లడ్డు ప్రసాదం అందజేశారు. అంతకుముందు మంత్రి పదవి చేపట్టి తొలిసారి యాదగిరిగుట్టకు వచ్చిన మంత్రికి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఘన స్వాగతం పలికారు.

# డబ్బా కోట్లు తొలగించవద్దంటూ మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళన

**- డబ్బా కోట్లు తొలగించి మమ్మల్ని రోడ్డు నా పడవేయవద్దు-**

**-షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి తమకు కేటా ఇస్తామని రాతపూర్వకంగా హామీ ఇస్తేనే ఖాళీ చేస్తాం-**

కోదాడ, జూలై 02( నిజం చెపుతాం )కోదాడ పట్టణ పరిధిలోని మున్సిపల్ కార్యాలయం చుట్టూ ఉన్న డబ్బా కొట్లు, మండపం ఏరియా లో ఉన్న డబ్బా కోట్లను తొలగించి తమను రోడ్డున పడవేయ్యా వద్దు అంటూ చిరు వ్యాపారలు మున్సిపల్ కార్యాలయం ముందు బుధవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు చిరు వ్యాపారస్తులు మాట్లాడుతూ తాము గత 30 సంవత్సరాలుగా చిన్న, చిన్న డబ్బా కోట్లు ఏర్పాటు చేసుకొని కుట్టుమిషన్లు, చిరు వ్యాపారాలు చేసుకుంటూ బ్రతుకుతున్నామని ఇప్పటికిప్పుడు తమన ఖాళీ చేస్తే తాము ఎలా బతకాలని



ప్రశ్నించారు. మున్సిపల్ కమిషనర్ రాతపూర్వకంగా నూతనంగా నిర్మించే షాపింగ్ కాంప్లెక్స్ లో తమకు షాపులు కేటాయిస్తామని హామీ ఇస్తే సహకరించి ఖాళీ చేస్తామన్నారు. లేని పక్షాన బలవంతంగా ఖాళీ చేయించాలని చూస్తే అందరం కలిసి అడ్డుకుంటామన్నారు....

# పాల సంఘం చైర్మన్‌గా కొమ్మిడి వెంకట్ రెడ్డి

వలిగొండ జూలై 2 (నిజం చెపుతాం) మండలంలోని పులిగిల్ల గ్రామ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీకి చెందిన కొమ్మిడి వెంకట్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం రోజున ఆయనకి శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులకి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా డైరెక్టర్లుగా పర్వతం సత్తయ్య, వాకిటి సంజీవరెడ్డి, పర్వతం రాజు కందడి శ్రీనివాస్ రెడ్డి, వరకంతం మమత, కంబాలపల్లి లింగస్వామి, వడ్డేమాన్ ఎల్లయ్య, మంద ప్రేమదాసు, బుగ్గ మల్లయ్య ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో గోలిగూడెం



కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంచి రాములు, వేముల వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

**- రావు రంగయ్య మెమోరియల్.**

కోదాడ, జులై 02 ( నిజం చెపుతాం )కోదాడ మండల పరిధిలోని చిమిర్యాల గ్రామంలో రావు రంగయ్య మెమోరియల్ ఆధ్వర్యంలో వారి కుమారుడు రావు రవీందర్ బుధవారం పాఠశాల ఆవరణలో విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ రావూరి రంగయ్య ట్రస్ట్ పేరుతో పేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేయడం ఆనందంగా ఉందని తెలిపారు నాన్నగారు జ్ఞాపకార్థం ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోని విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండా సైదమ్మ, మరియు రావు రంగయ్య మనవరాలైన హైందవి, మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్, ఉపాధ్యాయులు చీలుకుంట్ల నాగరాజు నాగవరపు ఇదమ్మ, మరియు విద్యార్థులు తదితరులు .





# ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

సంస్థాన్ నారాయణపురం,జులై02,(నిజం చెపుతాం): సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుడు.కొండ మమత,మేర కృష్ణయ్య నూతన గృహానికి భూమి పూజ కార్యక్రమం చేసిన పాల్గొన్న పార్టీ నాయకులు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు పేద కుటుంబాలకు తోడునీడగా నిలిచిందని శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,ఆదేశానుసారము ఇందిర ఇండ్లు ప్రతి పేద కుటుంబానికి ఇవ్వటమే కాంగ్రెస్ లక్ష్యమని ప్రజాపాలనలో ప్రతి పేదవాడు అభివృద్ధి చెందటమే రాజన్న ఆశయం అని ఈ సందర్భంగా మాట్లాడుతూ చెప్పారు.దారిద్ర రేఖకు దిగువన ఉన్న పేద కుటుంబాలకు ప్రజా పాలనలో సముచిత న్యాయం జరుగుతున్నదని చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ,జిల్లా కార్యదర్శి ఏపూరి సతీష్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎండి అక్బర్ అలీ,రాసమల్ల యాదయ్య,మండల కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి,రత్తి పెల్లి యాదయ్య,చిలువేరు నరసింహ,రాచకొండ రమేష్ బాబు,కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు చిలువేరు కృష్ణ,మాజీ వార్డ్ మెంబర్ ఎండి ముస్తఫా ఖాన్,భూపని బలరాం,చిలువేరు( పాల)అంజయ్య,చిలువేరు శంకర్,ఎండి





యూసుఫ్ ఖాన్,అంతటి స్వామి,రేవనపల్లి గోపాల్,మద్ది గాలయ్య మహేశ్వరం విగ్నేశ్వర్,తదితరులు,పాల్గొన్నారు.

# పేరబోయిన గూడెం గ్రామస్తుల వినతి

నాగారం జూలై 2. నిజం చెపుతాం నాగారం మండల పరిధిలోని పేర బోయిన గూడెం గ్రామ సమీపంలో నడుస్తున్న జాజిరెడ్డిగూడెం ఇసుక రిచ్ దారిని మళ్లించాలని బుధవారం పేరబోయిన గూడెం గ్రామస్తులు డిప్యూటీ తాహసిల్దార్ షాహిని బేగం కి మరియు ఎస్ఐ ఐలయ్య లకు వేరువేరుగా వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగారం జాజిరెడ్డిగూడెం ఇసుక రిచ్ లకు సంబంధించిన ట్రాక్టర్లు ఒకేదారి గుండా వెళు తున్న%శీ%దున అత్యవసర పరిస్థితుల్లో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు ఆరోపించారు. జాజిరెడ్డిగూడెం ఇసుక రీచ్ కి ప్రత్యేకమైన దారి ఉన్నప్పటికీ అక్కడి అధికారులు దానిని ఉపయోగించుకోకుండా మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. గ్రామం నుండి పిల్లలను పాఠశాలకు పంపించాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోకపోతే ధర్నాలు రాస్తా రోకో లు నిర్వహిస్తామని హెచ్చరించారు. వినతి పత్రం అందజేసిన వారిలో గండమల్ల బిక్షం పేరబోయిన ఉప్పలయ్య దొడ్డి రాములు వెంకన్న లింగయ్య సోమయ్య సైదులు తదితరులు ఉన్నారు



# ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యే గా దొరకడం వేములవాడ ప్రాంత ప్రజల అదృష్టం

**- రాజన్న దర్శనం అయిన అయ్యేది కానీ గత ఎమ్మెల్యే మాత్రం అసలు దొరకడు**

**-మాజీ కౌన్సిలర్ అన్నారం ఉమారాణి శ్రీనివాస్**

**- 24వ వార్డులో 11 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఆది**

వేములవాడ,జులై 02,(నిజం చెబుతాం)పలు వార్డుల్లో 4కోట్ల నిధులతో సీసీ రోడ్డు, డ్రైనేజీల నిర్మాణానికి వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ బుధవారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వేములవాడ పట్టణంలోని భవాని నగర్ 24వ వార్డులో 11 లక్షలతో సిసి రోడ్డు, డ్రైనేజీల నిర్మాణానికి ఆది శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. పలు వార్డుల అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు స్థానిక ప్రజలు మాజీ కౌన్సిలర్ ఉమా రాణి శ్రీనివాస్ లు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. 24వ వార్డులో 20 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి ఎమ్మెల్యే మనకు దొరకడం అదృష్టం అన్నారు. వేములవాడ గుడిలో రాజన్న దర్శనం అయిన అవుతుంది కానీ గత ఎమ్మెల్యే దర్శనం భాగ్యం కలగకపోయేదని వాపోయారు. వార్డులోని పలు సమస్యలు సైతం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.



# రోడ్డెక్కిన డిగ్రీ కాలేజీ గురుకుల విద్యార్థినులు

**- మెటీరియల్స్ ఫ్యాకల్టీ లేదంటూ ఆందోళన:**
**-గంట పాటు రోడ్డు పై బైఠాయించిన విద్యార్థినులు:**





తంగళ్లపల్లి, జూలై 2, (నిజం చెపుతాం)రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ డిగ్రీ కాలేజీ గురుకుల విద్యార్థినులు రోడ్డెక్కేరు.ఫ్యాకల్టీ మెటీరియల్స్ లేవంటూ మండలంలోని సిరిసిల్ల - సిద్దిపేట ప్రధాన రహదారి పై బైఠాయించి ఆందోళన చేపట్టారు. మెటీరియల్స్ ఫ్యాకల్టీని కేటాయించలని దాదాపు గంట పాటు ద్యార్థినిలు రోడ్డు పై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. పోలీసులు రెవిన్యూ అధికారులు చేరుకొని రెండు రోజుల్లో సమస్యను తీరుస్తామని హామీ ఇవ్వడంతో తిరిగి కాలేజీ వెళ్లి పోయారు విద్యార్థినీలు.

# విద్యాలయాల్లో విద్యార్థులకు సరైన బోధన అందించాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ:**



తంగళ్లపల్లి, జూలై 2, (నిజం చెపుతాం)తంగళ్ళపల్లి మండలం పద్మనగర్ సమీపంలోని కేంద్రీయ విద్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్. విద్యాలయాల్లో విద్యార్థులకు సరైన బోధన అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. బుధవారం ఆయన తంగళ్ళపల్లి మండలం పద్మనగర్ సమీపంలోని కేంద్రీయ విద్యాలయమును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ విద్యాలయంలోని ప్రతి తరగతి గదిని తిరిగి పరిశీలించి 9వ తరగతి విద్యార్థులకు సంస్కృతం, హిందీ పాఠాలు చదివించారు. ఇందులో కొంతమంది విద్యార్థులు సంస్కృత పాఠాలను చదవ లేకపోవడం గమనించారు. 10వ తరగతి విద్యార్థులకు మ్యాథ్స్ సబ్జెక్టులో లెక్కలు ఇచ్చి వారితో చేపించారు. 7వ తరగతి విద్యార్థులకు ఇంగ్లీష్, 8వ తరగతి విద్యార్థులకు సోషల్ బోధించారు. ప్రశ్నలు అడిగి వారి నుండి సమాధానాలు రాబట్టారు. కేంద్రీయ విద్యాలయంలో విద్యాబోధన దేశం మొత్తం ఒకే విధంగా ఉంటుందని పోటీ పరీక్షలకు ఎక్కువ మంది విద్యార్థులు హాజరవుతున్నందున ప్రతి సబ్జెక్టులో విద్యార్థులు అత్యున్నతమైన విద్యాభ్యాసన చేయాలని సూచించారు. అదే విధంగా పిల్లలకు సరైన విద్యాబోధన అందించాలని ఉపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్ శేష ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అంతరించిపోతున్న కులచేతి వృతుల సంక్షేమంకై ప్రభుత్వం చేయూత నివ్వాలి

**- పొలాస నరేందర్ మాజీ అధ్యక్షులు,రాష్ట్రవిశ్వబ్రాహ్మణ సంఘం,తెలంగాణ**



వేములవాడ,జులై 02,(నిజం చెపుతాం) అట్టడుగు,బడుగు బలహీన వర్గాలైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, ఈబీసీ వర్గాలకు చెందిన కుల చేతి వృత్తులను ధనిక వర్గాలు,పారిశ్రామిక వేత్తలు,భూస్వాములు, పెద్దపెద్ద వ్యాపారులు పెద్ద పెట్టుబడులను పెట్టి మిషనరీల ద్వార నూతన పద్ధతుల్లో వస్తువులను తయారు చేసి,ఆకర్షణీయంగా ఉండునట్లు షోరూమ్ లను ఏర్పాటు చేసి, వస్తువులను విక్రయించడం వల్ల,వారితో సమానంగా పెట్టుబడులు పెట్టే ఆర్థిక స్థోమతలేక,ప్రభుత్వాల చేయూత లేక అట్టడుగు ,బడుగు బలహీన వర్గాలకు చెందిన కుల చేతి వృత్తులు రోజు,రోజుకు కనుమరుగచుండేనని, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం మాజీ అధ్యక్షులు,ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పోలాస నరేందర్ తన ఆవేదనను వ్యక్తపరిచారు.బడుగు బలహీనవర్గాలకు చెందిన కుల చేతి వృత్తులు సాగక,ఉపాధి లేక బ్రతుకే బరువై, వారి బ్రతుకులు చితికి పోతున్నాయని,కొంతమంది బ్రతుకు తెరువుకై గల్ఫ్ దేశాలకు వెళుచున్నారని,గల్ఫ్ దేశాలు విధిస్తున్న వివిధ ఆంక్షలతో,ఏజెంట్లమోసాలతో తిరిగి కొందరు స్వగ్రామాలకు చేరుకుంటున్నారని,గల్ఫ్ దేశాలకు వెళ్ళుటకై చేసిన అప్పులు తీర్చలేక అష్ట కష్టాలు పడుచున్నారని నరేందర్ అన్నారు.బడుగు బలహీన వర్గాలకు చెందిన వారి కుల చేతి వృత్తులు యధా విధిగా కొనసాగుటకు గాను,పూర్వ వైభవం వచ్చుటకు గాను,గతంలో మాదిరిగా కుల వృత్తులను చేసుకుంటూ,దర్జాగా బ్రతుకుట కొరకు ,కులాల వారీగా ఆర్థిక కార్పొరేషన్లు ఏర్పాటు చేసి,అట్టి కార్పొరేషన్లకు పాలక మండల్లను నియమించి,సరిపడు నిధులను కేటాయించి , కార్పొరేషన్ల ద్వార నిధులను మంజూరు చేయాలని నరేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# సైబర్ నేరాల పట్ల ప్రముత్తంగా ఉండాలి..





**- యూకో బ్యాంక్ వనపర్తి సౌజన్యంతో**
**- ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ శశికళ పాల్గొన్నారు**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 02 (నిజం చెపుతాం)పెద్దమందడి మండలం బలిజపల్లి గ్రామంలో యూకో బ్యాంక్ వనపర్తి సౌజన్యంతో నిర్వహించిన ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శివకుమార్ మాట్లాడుతూ బ్యాంకు ఖాతాల గురించి, ఇన్సూరెన్స్ ల గురించి, పొదుపు సైబర్ నేరాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో యూకో బ్యాంక్ మేనేజర్ నరేందర్ ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్స్ శశికళ,శివుడు పెద్దమందడి ఏఎస్ఐ బుచ్చన్న మాట్లాడుతూ సైబర్ నేరాల గురించి వివరించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఏపీఎం నాగమణి, సిసి అంజనేయులు, పంచాయతీ సెక్రెటరీ జయన్న, సాగర్ మొదలగున వారు పాల్గొన్నారు.

# ఎల్ఓసి ని అందజేసిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘరెడ్డి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 02 (నిజం చెపుతాం) ఎదుల మండలం చెన్నారం గ్రామానికి చెందిన మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భార్య చెలివిల్ల సుమతమ్మ భర్త బాస్కర్ రెడ్డి మోకాళ్ళ చేత్ర సికిత్స కొరకు వనపర్తి ఎమ్మెల్యే క్యాపు కార్యాలయంలో ఎమ్మెల్యే తూడి మెఘ రెడ్డి ని అడిగిన,వెంటనే తక్షణమే 80000 ఎల్ ఓ సి ని అందజేసిన ఎమ్మెల్యే కు భాస్కర్ రెడ్డి కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుంటి సురేందర్ బందెల రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.



# భారతమాత చిత్రపటాన్ని ధ్వంసం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు

ఏదుల మండలం రిపోర్టర్ జూలై 02 (నిజం చెపుతాం) ఏదుల మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయాన్నికి ముందర భరతమాత విగ్రహానికి వేసిన పెయింట్ ను గుర్తుతెలియని వ్యక్తులు చెరిపి వేయడం జరిగింది. ఇట్టి వ్యక్తులను చట్టపరంగా శిక్షించాలని ప్రజలు డిమాండ్ చేయడం జరిగింది.




# ప్రతి సమస్యను పరిష్కరిస్తాం....

**- ఫోన్ ఇన్ కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే**
**- సమస్యల పరిష్కారానికి అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేసిన ఎమ్మెల్యే**
**- వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 02 (నిజం చెపుతాంబుధవారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఫోన్ ఇన్ కార్యక్రమం ద్వారా శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి గారు ప్రజా సమస్యలను తెలుసుకున్నారు.తన దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచిస్తూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా పలు గ్రామాల నుంచి ఫోన్ ద్వారా తమ సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే కి వివరించారు.ఇందిరమ్మ ఇండ్లు, సీసీ రోడ్లు,మురుగు కాలువలు, ఆర్టీసీ బస్సు సౌకర్యం, హిందూ స్మశాన వాటిక స్థలం కేటాయింపు,వనపర్తి జిల్లా కేంద్రం చుట్టూ అభివృద్ధి చేసే విధంగా చర్యలు,పీర్లగుట్ట చదును,లాంటి అనేక సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకోవడం అందుకు ఆయన సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కార కోసం వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని ప్రతి ఒక్కరు తనను ఒక కుటుంబ సభ్యుని లాగా భావించాలని తనతో నేరుగా మాట్లాడి సమస్యలను వివరించవచ్చునని ఆయన సూచించారు.

# ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమీటీ సభ్యులను సన్మానించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 02 (నిజం చెపుతాం) నూతనంగా ఎన్నికైన వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమీటీ సభ్యులు ద్యారపోగు వెంకటేష్,కె వెంకట్ గౌడ్,మాదారి భోజరాజు, జి.వెంకటేష్, ఎడవల్లి వీరప్ప,చిన్నమ్మ థామస్, ఖామర్ రహిమాన్ అందరు కలిసి ఎమ్మెల్యే మేఘా రెడ్డి తో మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా ఎమ్మెల్యే ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమీటీ సభ్యులను గౌరవంగా శాలువాలతో సత్కరించి మీకు ఇచ్చిన బాధ్యతలను గుర్తించి ప్రజలకు ఉపయోగకరమైన ప్రయోజనాలు పొందుటకు తమ వంతు సహకారాన్ని నిరుపేదలకు సహకరించి వారికి ప్రభుత్వం ద్వారా చట్టపరమైన అంశాలపై మీరు అవగాహన కల్పించి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని సభ్యులను కోరారు. గ్రామస్థాయిలో మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించుటకు తమ వంతు సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన జిల్లా కేంద్రంలో ఎస్సీ ఎస్టీ ప్రత్యేక కోర్టు కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా అధికారులతో త్వరలో సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని అన్ని అంశాలపై క్షుణ్ణంగా చర్చించుకుందామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ట్రైనింగ్ కోఆర్డినేటర్ వెంకటయ్య, మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వాన్ని చాటుకున్న టంకరి శివప్రసాద్ యాదవ్




ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 02 (నిజం చెపుతాం)44'వ సారి ఓ పాజిటివ్" రక్తదానం" చేసిన "సహాయ ఫౌండేషన్" వ్యవస్థాపక అధ్యక్షులు "డాక్టర్.టంకరి శివప్రసాద్ యాదవ్" మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలోని చిన్న రాజమూర్ గ్రామానికి చెందిన నవీన్ అనే యువకుడు పొలం పనులు చేస్తుండగా పాము కాటు వేసింది అతను వెంటనే వారి కుటుంబ సభ్యులకు సమచారం ఇవ్వడంతో జిల్లా కేంద్రంలోని "ప్రభుత్వ ఆసుపత్రిలో" చికిత్స కోసం చేర్పించారు అతనికి రక్త పరీక్షలు నిర్వహించిన వైద్యులు అతనికి "ఓంపాజిటివ్" రక్తం చాలా తక్కువగా ఉంది వెంటనే రక్తం ఎక్కించాలనీ నిర్ధారించారు ఈ విషయాన్ని వారి కుటుంబ సభ్యులు "రామచంద్రపూర్" గ్రామానికి చెందిన "సహాయ ఫౌండేషన్" వ్యవస్థాపక అధ్యక్షులు "డాక్టర్.టంకరి శివప్రసాద్ యాదవ్" కి సమాచారం ఇవ్వడంతో వెంటనే స్పందించి ముందుకు వచ్చి "ఓంపాజిటివ్" రక్తదానం చేయడం జరిగింది. రక్తదాత అయినా "శివప్రసాద్ యాదవ్" నవీన్ ప్రాణాలు కాపాడినందుకు వారి కుటుంబ ధన్యవాదములు తెలియజేశారు. అనంతరం "శివప్రసాద్ యాదవ్" మాట్లాడుతూ దీంతో కలిపి ఇప్పటివరకు "44'సార్లు రక్తదానం" చేశానని అదేవిధంగా భవిష్యత్తులో మరెన్నో నా వల్ల సమాజానికి ఉపయోగపడే సేవ కార్యక్రమాలు సహాయ సహకారాలు అందించడంలో ముందుంటానని తెలియజేశారు.

# మధ్యాహ్న భోజన పధకం పై అలసత్వం వద్దు



**- ఆహార కమిషన్ సభ్యులు జక్కంపూడి కిరణ్, లక్ష్మి రెడ్డి.**

కాకినాడ, జూలై 2 ( నిజం ప్రతినిధి) కాకినాడ జిల్లాఆహార కమిషన్ పర్యటన భాగంగా కాకినాడ రూరల్ కరప మండలం పర్యటన పర్యటన చేయడం జరిగింది. మొదటిగా కోరుపల్లి అంగన్వాడి సెంటర్ తనిఖీ చేయగా అందులో లోటుపాట్లు గుర్తించడం జరిగింది సూపర్వైజర్ నుంచి పర్యవేక్షణ లేకపోవడం గుర్తించడం జరిగింది అలాగే గుడ్లు ఉండడం జరిగింది వెంటనే టీచర్ కు సూపర్వైజర్ కు శోకజ్ నోటీస్ ఇమ్మని ఆదేశాలు ఇవ్వటం జరిగింది అనంతరం కోరాడ వాకాడ గ్రామాల్లో అంగన్వాడి సెంటర్లు పర్యటన చేయడం జరిగింది మరియు కోరాడ జడ్పీ హైస్కూల్లో మధ్యాహ్నం భోజనం పథకం పై విద్యార్థులతో మాట్లాడి వివరాలు తెలుసుకోవడం జరిగింది పనికిలో భాగంగా గుడ్లు తనిఖీ చేయగా పాడైపోయిన గుడ్లు ఉండడం గుర్తించడం జరిగింది . అలాగే భోజనం విద్యార్థులతో కూడా కలిసి చేయడం చేసి ఆహారం ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగింది ప్రభుత్వం ఇస్తున్న సన్న బియ్యం కాకుండా దడ్డు బియ్యం వాడటం ని గుర్తించడం జరిగింది. దీనిపై హెడ్మాస్టర్ గారికి అలాగే ఇంచార్జ్ కి ష ఇమ్మని ఆదేశాలు ఇవ్వటం జరిగింది అనంతరం దీనిపై సంబందిత హెడ్ మాస్టార్ కు శోకస్ నోటీస్ లు ఇవ్వమని అదేశలు ఇవ్వడం జరిగింది అనంతరం సివిల్సుపైల్స్ మండల్ లెవెల్ స్టాక్ పాయింట్స్ సందర్శించి రికార్డులు తనిఖీ చెయ్యడం జరిగింది ఈ కార్యక్రమం లో సివిల్సుపైల్స్ విద్యాసాక అధికారులు ఎస్సీ,బీసీ గిరిజన సంక్షేమ అధికారులు పాల్గొన్నారు



# తల నీలాలు ఇవ్వాలంటే డబ్బులు చెల్లించాల్సిందే


## - బిజెపి మీడియా కన్వీనర్ ఘంటా



మచిలీపట్నం,జూలై 2,నిజం న్యూస్,కృష్ణా జిల్లా బ్యూరో.రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల్లో భక్తుల తలనీలాలకు డబ్బులు అర్పించుకోవాల్సి వస్తోందని భారతీయ జనతా పార్టీ కృష్ణా జిల్లా మీడియా కన్వీనర్ ఘంటా సతీష్ కుమార్ నాయుడు ఆరోపించారు.భక్తుల నుండి నిలువు దోపిడి చేస్తున్నారని విమర్శించారు.భక్తులు తమ కోర్కెలు తీరిన తరువాత గాని ,ముందుగానీ తమ తలనీలాలను భక్తి పూర్వకంగా సమర్పించుకోవడం సర్వ సాధారణమైన విషయం అని చెప్పారు.కానీ ఇక్కడ కూడా భక్తులనుండి డిమాండ్ చేసి తలనీలాలు తీసే సిబ్బంది డబ్బులు వసూలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.ముఖ్యంగా ఈ సమస్య పుణ్యక్షేత్రాలు అయిన తిరుమల తిరుపతి,శ్రీశైలం,సింహాచలం,కనక దుర్గమ్మ గుడి,మోపిదేవి ,చిన్న తిరుపతి,అన్నవరం వంటి ప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రాలలో నెలకొందని తెలిపారు.తిరుపతి వంటి దేవాలయానికి నిత్యం వేళల్లో భక్తులు రావటం పరిపాటి.అలాగే వేళల్లో తలనీలాలు ఇచ్చే భక్తుల సంఖ్య చాలా ఎక్కువే.ఇక్కడ సైతం సిబ్బంది చేతి వాటం బాగా చూపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇదే దురాచారం మిగతా దేవాలయాలకు పాకిపోయిందని వాపోయారు.శ్రీ శైలం పుణ్యక్షేత్రంలో సైతం తల నీలాలు ఇవ్వాలంటే తలకు వందరూపాయలు ముక్కు పిండి వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.భక్తులు తలనీలాలకు దేవస్థానం కౌంటర్లో డబ్బులు కట్టి రసీదు తీసుకుంటున్నప్పుడు సిబ్బందికి ఎందుకు చెల్లించాలని నిలదీశారు.దేవాదాయశాఖ లో ఇది సర్వసాధారణం అయిపోయిందని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.అన్ని తెలిసికూడా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉన్నతాధికారులు మిన్నకుండి పోతున్నారని ఆరోపించారు.తలనీలాలను సమర్పించటం అనేది భక్తుల మనోభావాలను సంభందించిన విషయం అని చెప్పారు.ఇక్కడ కూడా దోపిడీకి గురవుతున్నారని విచారం వ్యక్తం చేశారు.తలనీలాలు తీసే సిబ్బంది అక్రమార్జన నెల నెలా భారీ స్థాయిలో ఉంటోందని ,దీనిని నియంత్రించాల్సిన భాధ్యత దేవాదాయ శాఖ అధికారుల దే అని స్పష్టం చేశారు.దీనిపై భక్తులు పిర్యాదు చేసినా ఉన్నతాధికారులు స్పందించటం లేదని విమర్శించారు.ఇప్పటికైనా పుణ్యక్షేత్రాలలో తలనీలాలు అర్పించే చోట వున్నతాది కారులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అవసరమైతే అవినీతికి పాల్పడే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఈవిటీజింగ్ పాల్పడే వారిపై కఠిన చర్యలు

## - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 02 (నిజం చెపుతాం)బుధవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ షీటీమ్, భరోసా, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ సిబ్బందితో 2025 జనవరి 1 నుండి జరిగిన కేసుల పూర్వపరాలు పరిశీలించి బాధితులకు జరిగిన న్యాయం, ముద్దాయిల మీద పెట్టిన కేసులు గురించి రాబోయే రోజుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు కేసు మొదటి నుండి చివరి వరకు ప్రతి దశలో మెరుగుపడాల్సిన పరిస్థితి వారికి పోలీసు విభాగం మరియు రెవెన్యూ విభాగం నుండి వచ్చే సంక్షేమ పథకాలు ఆర్థిక సాయం, హెల్త్ చికిత్స అన్ని విధానాల గురించి సమీక్ష నిర్వహించిన అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... షీటీమ్ సిబ్బంది మీ సహాయం కోరి వచ్చే మహిళలు పిల్లల పట్ల గోప్యత పాటించాలని సూచించారు. షీటీమ్స్ మరింత సిబ్బందిని కేటాయించాలని గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు ప్రజల రక్షణకు పోలీసులు ఇంకేమైనా చర్యలు తీసుకోవాలా అని అడిగి తెలుసుకోవాలని సూచించారు. స్కూళ్లకు కాలేజీలకు వెళ్లినప్పుడు పిల్లల యొక్క మానసిక పరిస్థితి గురించి అంచనా వేసి వారికి అర్థమయ్యే భాషలో మాట్లాడి వారి యొక్క బాగోగులు తెలుసుకోవాలని ఉపాధ్యాయులు పిల్లల పట్ల ప్రవర్తిస్తున్న తీరును పిల్లలను అడిగి తెలుసుకోవాలని సచించారు.మహిళలకు,ఆడపిల్లలకు షీటీమ్ రక్షణ కల్పిస్తుందని భరోసా ఇచ్చే విధంగా విధులు నిర్వహించాలి. స్కూల్ లలో కాలేజీలలో షీటీమ్ ప్రోగ్రాం అయిపోయిన తర్వాత సంబంధిత టీచర్లతో మరియు పిల్లలతో కాసేపు సరదాగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకోవాలి. సంబంధిత స్కూల్ టీచర్లు కూడా స్కూల్ కు వచ్చే అమ్మాయిలలో ఏమైనా ప్రవర్తనలో మార్పు వస్తే వెంటనే సంబంధిత షీటీమ్ సిబ్బందికి తెలియపరచాలి. వాట్సాప్ ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ యూట్యూబ్ రీల్స్ తదితర సోషల్ మీడియాలను చూడకుండా తల్లిదండ్రులు బాధ్యత వహించాలి. ప్రివెన్షన్ ఈజ్ బెటర్ దెన్ అమ్మాయిల విషయంలో ఏదైనా సంఘటన జరగకముందే సంఘటన జరగకుండా కౌన్సిలింగ్ చేయడం చాలా ముఖ్యమని తెలిపారు. అమ్మాయిల మైండ్ సెట్ మారే విధంగా కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. యుక్త వయసులో తీసుకున్న నిర్ణయాలు భవిష్యత్తును అందాకారం లోకి నెట్టేస్తాయి. షీటీమ్ భరోసా సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు ఫోక్సో కేస్ స్టడీ లను తెలియపరచి అవగాహన కల్పించాలని సూచించారు. ఈవిటీజింగ్ జరిగే హాట్స్పాట్ వద్ద ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. షీటీమ్ జిల్లా నెంబర్, మరియు షీటీమ్ సిబ్బంది నెంబర్లు గ్రామాలలో, కాలేజీలు స్కూల్ ల వద్ద పిల్లలకు కనబడే విధంగా చిన్న చిన్న బోర్డ్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా దేవాలయాలు, నల్ల చెరువు, తాళ్ల చెరువు, ప్రజా వైద్యశాల పార్క్, రాజీవ్ పార్క్,ఏకో అర్బన్ పార్క్,బస్టాండ్ల వద్ద, పాఠశాలలు, కళాశాలల వద్ద ప్రత్యేక నిఘా ఉంచాలని తెలిపారు. భరోసా సెంటర్ సిబ్బంది కూడా తరచుగా షీటీమ్ కార్యక్రమంలో పాల్గొని మైనర్ అమ్మాయిలకు అందిస్తున్న సేవలు గురించి వివరించాలని సూచించారు. ప్రజల రక్షణకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు. మైనర్ అబ్బాయిలు అమ్మాయిలు కనబడితే కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. కౌన్సిలింగ్ నిర్వహించే సమయంలో అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రతిరోజు ఉదయం సాయంత్రం హాట్స్పాట్ వద్ద విసిబుల్ పోలింగ్ విధులు నిర్వహించాలని ఎస్పీ సూచించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి డి ఎస్పీ, వెంకటేశ్వరరావు, వనపర్తి సిఐ, కృష్ణయ్య, ఆత్మకూరు సీఐ, శివకుమార్, సెల్ బ్రాంచ్ సీఐ, నరేష్, ఏ హెచ్ టి యు, ఎస్సై, అంజద్,షీటీమ్, ఏ హెచ్ టి యు, భరోసా సెంటర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్ల నాణ్యత లోపంపై రోడ్డుపై బైఠాయించి సిపిఐ నాయకులు





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 02 (నిజం చెపుతాం) వనపర్తి పట్టణంలో టి యు ఎఫ్ ఐ డి సి నిధులు రూ. 55 కోట్ల తో నిర్మిస్తున్న సిసి రోడ్ల నిర్మాణ పనులు కొన్ని వార్డుల్లో నాసిరకంగా ఉన్నాయని సిపిఐ ఆధ్వర్యంలో 20వ వార్డులో కంకర రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. పట్టణంలో 19 ,20 వార్డుల్లో నిర్మిస్తున్న రోడ్లను పరిశీలించారు.పనులు జరుగుతున్న తీరును ప్రజలను అడిగి తెలుసుకొని అసంతృప్తి వ్యక్తం చేశారు. నాసిరకం రోడ్లకు బాధ్యులైన కాంట్రాక్టర్లు, అధికారులపై చర్యలు తీసుకోవాలని, రోడ్డు నాణ్యవంతంగా నిర్మించాలని నినాదాలు చేశారు.ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్,మాట్లాడారు. పలు వార్డుల్లో రోడ్లను నిర్మించడం సంతోషమే అయినా కాంట్రాక్టర్లు పనులు నాసిరకంగా రోడ్డును నిర్మించటం దారుణం అన్నారు.అధికారుల పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ప్రజలు సైతం రోడ్ల నిర్మాణంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. 19, 20 వార్డుల్లో రోడ్ల నిర్మాణానికి రెడీమిక్స్ సరిగా వేయకుండా మురుగునీరు పారిన నాసిరకం మట్టిని ఉపయోగిస్తున్నారు అన్నారు.40,30 ఎం ఎం కంకర మందం నిబంధనలకు అనుగుణంగా లేదన్నారు. పోసిన లూజ్ మట్టి పైన రోలర్ తిప్పటం లేదన్నారు. ప్రజల ప్రయోజనం కోసం కాకుండా కాంట్రాక్టర్లకు లాభాలు చేకూర్చేందుకు పనులు చేసినట్లు ఉందన్నారు. ఫోన్లో పర్యవేక్షణ అధికారులను నాణ్యత లోపంపై ప్రశ్నిస్తే అన్ని సవ్యంగజరుగుతున్నాయనిని సమాధానం చెప్పుతున్నారన్నారు. కాంట్రాక్టర్లకు అధికారులు వత్తాసు పలుకుతున్నారని విమర్శించారు.నాసిరకంగా జరిగిన పనులకు బిల్లులుఇవ్వద్దన్నారు. వేసిన నాసిరకం రోడ్లను తొలగించి, వేరే కాంట్రాక్టర్ తో నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా రోడ్లు వేయించాలన్నారు. ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి రోడ్ల నాణ్యత పై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ జరుగుతున్న పనులను పరిశీలించాలని కోరారు. పనులు జరుగుతున్న తీరుపై కాంట్రాక్టర్లు అధికారులతో సమీక్షనిర్వహించాలన్నారు. ఇదే పద్ధతిన నాసిరకంగా సాగితే సిపిఐ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి ఆందోళన చేపడతామన్నారు. ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు గోపాలకృష్ణ,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్న కురుమన్న,రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పృథ్వీనాదం, సిపిఐ పట్టణ మాజీ సహాయ కార్యదర్శి ఎర్రకురుమన్న, , అరవిందు,భాను ప్రకాష్, బిఆర్ఎస్ నాయకులు బొడ్డుపల్లి సతీష్, స్వామి,వెంకటయ్య, అలివేల పాల్గొన్నారు.

# రాష్ట్రంలో సుపరిపాలనకే కూటమి ప్రాధాన్యత

## - మంత్రి కొల్లు రవీంద్ర



మచిలీపట్నం, జూలై 2,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.రాష్ట్రంలో మంచి పరిపాలన అందించటానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మంత్రి కొల్లు రవీంద్ర బందరు మండలం లో పర్యటించారు.ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వం చేపట్టిన పథకాలను ప్రజలకు అవగాహన కల్పించారు.కరపత్రాలను ప్రజలకు అందచేసారు.ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన అరాచకాలను దృష్టిలో పెట్టుకొని కూటమి ప్రభుత్వం ప్రజలకు సుపరిపాలన అందిస్తోందని చెప్పారు.అందులో భాగంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ 4 వేలుకు పెంచటం జరిగిందని తెలిపారు.అలాగే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు కట్టుబడి వుండే విధంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ఆగస్టు 15 నుండి అమలు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు.బందరు డివిజన్ పరిధిలో అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నామని తెలిపారు.ప్రధానంగా పంచాయతీలపై దృష్టి పెట్టానని,మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామనీ అన్నారు. పోర్టు నిర్మాణం శరవేగంగా జరుగుతుందని,బందరుకు మహర్దశ రాబోతోందని తెలిపారు.పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలనే చిత్తశుద్ధి తో బీచ్ ఫెస్టివల్స్ ను ఘనంగా నిర్వహించామని గుర్తుచేసారు .అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం అండగా వుంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మహమ్మద్ ఇలియాస్ పాషా,పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.తొలుత సుల్తాన్ నగరంలో వెంచేసి ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి వారినీ దర్శించుకొని మంత్రి కొల్లు రవీంద్ర ప్రత్యేక పూజలు చేశారు.

# రాష్ట్ర ప్రభుత్వాన్ని అధోగతి పాలు చేసిన గత ప్రభుత్వం...



కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు) జులై 2 :- గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అధోగతిపాలు చేసినప్పటికీ అన్ని అవాంతరాలను అధిగమించి కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని సమర్ధవంతంగా పాలించడం జరుగుతుందని తెలుగుదేశం పార్టీ కాకినాడ రూరల్ నియోజకవర్గ అబ్జర్వర్, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పిలుపునిచ్చిన "సుపరిపాలనకు తొలి అడుగు" కార్యక్రమంలో భాగంగా బుధవారం తెలుగుదేశం పార్టీ కాకినాడ రూరల్ నియోజకవర్గ కో-కోఆర్డినేటర్ కటకంశెట్టి వెంకటప్రభాకర్ (బాబి) ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్ళి ప్రజలను నేరుగా కలుసుకుని వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ముందుగా కటకంశెట్టి బాబి కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశానికి తెలుగుదేశం పార్టీ కాకినాడ రూరల్ నియోజకవర్గ అబ్జర్వర్, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు ముఖ్యఅతిధిగా పాల్గొని 'సుపరిపాలనకు తొలి అడుగు' కార్యక్రమానికి సంబంధించి నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. సమావేశం అనంతరం కాకినాడ నగరపాలక సంస్థ 47వ డివిజన్ లో ఇంటింటికీ వెళ్ళి ప్రజలను నేరుగా కలుసుకుని ప్రభుత్వం పట్ల ప్రజల యొక్క స్పందనను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాకినాడ రూరల్ మండలం ఇంద్రపాలెం గ్రామంలో పర్యటించి ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సంధర్భంగా రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసినప్పటికీ అన్ని అవాంతరాలను అధిగమించి కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని సమర్ధవంతంగా పాలించడం జరుగుతుందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలుచేయడం జరుగుతుందని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా భావించి పరిపాలన సాగించడం జరుగుతుందని, నియోజకవర్గంలో ప్రతి ఒక్కరు కూటమి ప్రభుత్వ పాలన పట్ల సుముఖతతో ఉన్నారని, ప్రభుత్వ పనితీరు పట్ల సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. అదేవిధంగా కాకినాడ రూరల్ నియోజకవర్గ కో-కోఆర్డినేటర్ కటకంశెట్టి బాబి సారధ్యంలో నియోజకవర్గం మరింత బలం పుంజుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ మట్ట ప్రకాష్ గౌడ్, కాకినాడ రూరల్ మండలం అధ్యక్షుడు రాందేవు సీతయ్య దొర, కరప మండల అధ్యక్షుడు దేవు వెంకన్న, పెంకే శ్రీనివాస్ బాబా, కాకర్లపల్లి చలపతిరావు, ఏటుకూరి నాగమణి, నురుకుర్తి వెంకటేశ్వరరావు, చప్పిడి వెంకటేశ్వరరావు, మాసినేని గంగయ్య, మార్కండేయులు, కముజు నెహ్రూ, కంచిమర్తి లావణ్య, పొదుపు ఉమా, తామాడ అప్పలరాజు, చోడిశెట్టి కృష్ణ, తోట కృష్ణ, సవరపు సత్తిబాబు, గుమ్మల వీరబాబు, గుమ్మల శ్రీను, గీసాల శ్రీనివాస్, దవులూరు కృష్ణ కాంత్, మద్దల రామారావు, పుష్కల నాగరాజు, గుడాల లోవరాజు, పొదరుపు చిట్టిబాబు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తాళ్ళరేవు డిప్యూటీ ఎంపీఓగా సిహెచ్ఎం ప్రకాష్



కాకినాడ జిల్లా తాళ్లరేవు నిజం బ్యూరో ( రామరాజు) జులై 2 :- కాకినాడ జిల్లా తాళ్ళరేవు డిప్యూటీ ఎంపీవోగా సిహెచ్ఎం ప్రకాష్ ను పాలరేవు పంచాయతీ కార్యదర్శులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుంచం అందజేశారు. ఈ సందర్భంగా కోరంగి పంచాయతీ కార్యదర్శి రమణ మాట్లాడుతూ కొత్తగా వచ్చిన ఎంపీడీవో సి హెచ్ ఎం ప్రకాష్ తాళరేవు డిప్యూటీ ఎంపీడీవో గా రావడం మాకు చాలా సంతోషకరమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు. విజెవిరమణ,ఎస్ వి రమణ ఎన్ శంకర్ నారాయణ,ఎం ప్రసాద్, పి శ్రీనివాస్, గ్రేడ్-5 కార్యదర్శులు, మండల కంప్యూటర్ ఆపరేటర్స్, పంచాయతీ జెఏబిసిలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల ఎమ్మెల్యే




బాపట్ల( నిజం చెపుతాం) బాపట్ల 9 వ వార్డు మరియు 11వ అవార్డుల్లో సంవత్సరకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమం బాపట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే నరేంద్ర వర్మ గారు ప్రతి ఇంటికి వెళ్లి వారి యొక్క సమస్యలు తెలుసుకోవడం,ప్రభుత్వం నుండి వారు పొందిన లబ్దిని తెలియజేస్తూ పెన్షన్ ఉచిత గ్యాస్, సిలిండర్ తల్లికి వందనం, మెగా డీఎస్సీ,ఇలా సూపర్ సిక్స్ పథకాలను ప్రతి ఒక్కరి కి తెలియజేస్తూ, త్వరలో అమలు చేసే హామీలు, వార్డులో ప్రతి ఇంటినీ ఎమ్మెల్యే నరేంద్ర వర్మ మరియు కూటమినాయకుల తో తిరగడం, కమిటీ సభ్యుల, కార్యకర్తలతో వార్డు అభివృద్ధి గురించి చర్చించడం జరిగింది

# బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా కమిటీ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ కు సన్మానం



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి జులై 2(నిజం న్యూస్) సూర్యాపేట జిల్లా తిరుమలగిరి పట్టణంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు మరియు సూర్యాపేట జిల్లా కమిటీ సభ్యులు వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ను మర్యాద పూర్వకంగా శాలువా కప్పి సన్మానం చేశారు. వరంగల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు ను సూర్యాపేట జిల్లా తిరుమలగిరి పట్టణంలో కలుసుకొని బిసి ఉద్యమం, వివిధ సమస్యలపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు నా ఉద్యమ పోరాట కార్యక్రమాలను గుర్తు చేస్తూ జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనన్న నాయకత్వంలో వరంగల్ జిల్లాలో బీసీ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. అదేవిధంగా సూర్యపేట జిల్లా బీసీ సంక్షేమ సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా శాలువాతో గౌరవించడం జరిగిందని డ్యాగల శ్రీనివాస్ తెలిపారు. సన్మానించిన వారిలో సూర్యాపేట జిల్లా కార్యదర్శి వంగరి బ్రహ్మం, వంగరి సోమకృష్ణ, మాలిపురం పద్మశాలి సంఘం అధ్యక్షులు మద్దూరు శంకరయ్య, వరంగల్ జిల్లా కార్యదర్శి చెన్నూరు రవి ముదిరాజ్, లింగాల సాంబయ్య, బి శ్రీనివాస్, ఎల్ కీర్య తదితరులు పాల్గొన్నారు.

# వైద్య చికిత్సకు కొరకు ఆర్థిక సహాయం



ఏటూరు నాగారం జూలై 02, (నిజం చెపుతాం),ములుగు జిల్లా, ఏటూరు నాగారం మండలం భూటారం గ్రామానికి చెందిన, ఏటూరు నాగారంలో సామాజిక వైద్యశాలలో ల్యాబ్ టెక్నీషియన్ గా పనిచేస్తున్న సోయం అరుణ్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురికాగా మొదటగా ఏటూరునాగారం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అతని తీవ్ర గాయాల దృష్ట్యా అనంతరం హనుమకొండలోని ఒక ప్రైవేట్ హాస్పిటల్ కి తీసుకెళ్లారు. అక్కడ చికిత్సకుఅరుణ్ వాళ్ల బీద పరిస్థితి కారణం గా వాళ్ల కుటుంబ సభ్యులు చాలా బాధపడుతూ దాతల సహాయం కోరగా యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ కీలక సభ్యుడు, ప్రభుత్వ ఉ పాధ్యాయుడు గజ్జెల సుమన్ మిత్రులు మరియు దాతల సహాయంతో వాట్సాప్ ద్వారా సేకరించిన అమౌంట్ మొత్తము 4000 రూపాయల ఆర్థిక సహాయం ఏటూరునాగారం బ్లడ్ బ్యాంక్ ల్యాబ్ టెక్నీషియన్ కోడెం మురళి, వద్ది నరేష్, నగావత్ కిరణ్, జూపాక నవీన్ ల ద్వారా అతనికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్థికంగా సహాయం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో తేరాల శ్రీధర్, ఎండి రియాజ్ హుస్సేన్ (పోలీస్ హెడ్ కానిస్టేబుల్), ఇర్ప బాలాజీ, బోయిన పవన్ కుమార్ యాదవ్, చిలువేరు పవన్ కుమార్, పాటి ప్రశా

# రాష్ట్ర గవర్నర్ పర్యటనకు పటిష్ట భద్రత ఏర్పాట్లు

**- జిల్లా కలెక్టర్**





కాకినాడ, జూలై 2 (నిజం ప్రతినిధి):ఈ నెల 04న కాకినాడ జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ 11వ స్నాతకోత్సవానికి విచ్చేయుచున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో గౌరవ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కాకినాడ పర్యటనకు సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్..కాకినాడ కమిషనర్ భావన, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా తో కలిసి వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. సంబంధిత అధికారులు చేయవలసిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జేఎన్టీయూ 11వ స్నాతకోత్సవాని రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజిర్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నరన్నారు.జూలై 4, శుక్రవారం మధ్యాహ్నం 12:30 గంటలకు ఆయన జేఎన్టీయూ అతిధి గృహానికి చేరుకుంటారని అక్కడ కొద్దిసేపు విశ్రాంతి తీసుకుని జేఎన్టీయూలో మధ్యాహ్నం 3.00 గంటలకు సెమినార్ హాల్లో నిర్వహించే స్నాతకోత్సవ వేడుకలలో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధిత అధికారులు పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయాలన్నారు. ఆయా శాఖల అధికారులకు నిర్దేశించిన విధులను సక్రమంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఎటువంటి లోటుపాట్లు రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకొని నిబంధనల ప్రకారం ఏర్పాట్లు చేయాలన్నారు. రాష్ట్ర గవర్నర్ కాకినాడ పర్యటన విజయవంతం చేసేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట రావు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు , జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం ఏకగ్రీవ తీర్మానం జరిగింది





ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) జులై 2 :-ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని సాగునీరు, డ్రైనేజి వ్యవస్థల ఆధునీకరణకు, డ్రైనేజి బోర్డు పునరుద్దరణకు రాష్ట్ర ప్రభుతాన్ని కోరుతూ జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం ఏకగ్రీవంగా తీర్మాణం చేసింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం కాకినాడలోని జడ్పి సమావేశ మందిరంలో జరిగింది. జడ్పి చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, డా.బిఆర్ అంబేత్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్, రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, ఎంఎల్ఏలు, ఎంఎల్సీలు, నాలుగు జిల్లాల నుండి జడ్పిటిసి సభ్యులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో తొలుత రాజోలు యంపిపి అధ్యక్షులు కేతా శ్రీనివాసరావు ఆకస్మిక మృతికి సంతాపం ప్రకటిస్తూ సమావేశం రెండు నిమిషాలు మౌనం పాటించింది. అనంతర తొలి అజెండాగా వ్యవసాయ శాఖ సమీక్ష చేపట్టగా, రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యానికి రెండున్నర నెలలుగా చెల్లింపులు పెండింగ్ ఉన్నాయని, రైతులు ఖరీఫ్ సాగుకు పెట్టుబడి లేక అల్లాడుతున్నారని ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ అసంతృప్తి ప్రకటించారు. రైతుల సమస్యలు పట్టని రాష్ట్ర ప్రభుత్వం, అధికారుల తీరును నిరసిస్తూ వైకాపా ప్రజాప్రతినిధులు అందరూ కొద్ది సేపు సభ నుండి వాక్ అవుట్ చేశారు. వారు తిరిగి వచ్చిన అనంతరం మూడూ జిల్లాల సివిల్ సప్లయిస్ అధికారులు రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్నికి కాకినాడజిల్లాలో 80 కోట్లు, బిఆర్ఏ కోనసీమ జిల్లాలో 189 కోట్లు, తూగోజిల్లాలో 130 కోట్లు చెల్లింపులు పెండింగ్ వివరాలను, సత్వర చెల్లింపుకు చేపట్టిన చర్యలను సభ్యులకు వివరించారు. పిడిఎస్ బియ్యాన్ని చేరువలో ఉన్న ఆలమూరు, రామచంద్రపురంలలోని గొడౌన్లలలో కాకుండా, ద్వారపూడిలోని ప్రయివేట్ గొడౌన్ లో నిల్వచేయడం వల్ల ప్రజాధనం వృధా అవుతోందని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు సభ దృష్టికి తెచ్చారు. రైతులు ఖరీఫ్ కు పెట్టుబడిలేక సతమౌతున్న వేళ నీటిపన్ను కడితేనే సిసిఆర్సీ కార్డులు జారీ చేస్తామని వత్తిడి చేయడం సమంజసం కాదని జడ్పిటీసీ సభ్యులు తెలిపారు. ఇరిగేషన్ అధికారులు ఖరీఫ్ సాగునీటి ప్రణాళికను వివరిస్తూ గోదావరి మూడు డెల్టాల పరిధిలో 10.13 లక్షల ఎకరాలకు జూన్-1 నుండి నీరు విడుదల చేసామని సభ్యులకు వివరించారు. గోదావరి డెల్టాలకు విడుదలచేసినట్లే, మెట్ట ప్రాంతంలోని ఏలేరు, భూపతిపాలెం, ముసురుమిల్లి ప్రోజెక్టులు, పుష్కర, పురుషోత్తపట్నం లిఫ్ట్ లు క్రింద ఉన్న 2 లక్షల ఆయకట్టు కూడా జూన్ 1 నుండే ఎందుకు నీరు విడుదల చేయలేదని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అధికారులను నిలదీసారు. ఇరిగేషన్ అధికారుల మధ్య సమన్వయం లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, దీనికి పరిష్కారంగా మెట్ట ప్రాంతంలో ప్రత్యేక ఇరిగేషన్ డివిజన్ ఏర్పాటు అవసరమన్నారు. కాలువలలో మానవ విసర్జితాలను వదులుతున్నా ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవడం లేదని ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారయణ ఆగ్రహం వ్యక్తం చేసారు. వీటిపై కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి వివరణ ఇస్తూ జూన్-1 నాటికి పురుషోత్తపట్నం వద్ద కనీస నీటి మట్టం స్థాయి 14 అడుగులకు దిగువకు ఉన్నందున ఎత్తిపోతల ద్వారా మెట్ట ప్రాంతానికి నీటి విడుదల సాధ్య పడలేదని, ప్రస్తుతం 14.5 స్థాయికి జలాలు ఉ న్నందున పుష్కర ద్వారా రేపటి నుండి నీటి సరఫరా జరుగుతుందని తెలిపారు. అలాగే మిగిలిన మెట్ట ప్రోజెక్టుల నుండి జూలై 15 నుండి నీరు విడుదల చేస్తారన్నారు. ఇరిగేషన్, పంచాయతీ, మున్సిపల్ అధికారులు సమన్వయంతో కాలువలో మానవ విసర్జితాలు కలువకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. పరిశ్రమల కాలుష్యాలతో తుల్యభాగ నీరు విషతుల్యమౌతోందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు ఆగ్రహం వ్యక్తం చేసారు. తుల్యభాగ కాలుష్యం సమస్యపై పొల్యూషన్ కంట్రోలు బోర్డు పరిశీలన చేస్తోందని, పరిశ్రమలు కాలుష్య నివారణ చర్యలు ఖచ్చితంగా అమలు పరచేలా చర్యలు గైకొంటామని తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి సభ్యులకు తెలిపారు. కూనవరం డ్రైన్ లో చల్లపల్లి %-% చింతలపూడి లాకుల వరకూ ఉప్పునీరు వెనుకకు తన్నుకు రావడం వల్ల వందలాది ఎకరాల్లో సేద్యం దెబ్బతింటోందని రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ సభ దృష్టికి తెచ్చారు. ఈ సమస్యను పరిశీలించి పరిష్కారానికి ప్రతిపాదనలు సమర్పించాలని డా.బిఆర్అంబేత్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఆ జిల్లా ఇరిగేషన్ అధికారులకు సూచించారు. ఉమ్మడి జిల్లాలోని సాగునీటి కాలువలు, డ్రైన్ల ఆధునీకరణ , డ్రైనేజి బోర్డు అవసరమని పలువురు సభ్యులు ప్రస్తావించగా ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరదామని జడ్పి చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు ప్రతిపాదించిన తీర్మానాన్ని సర్వసభ్య సమావేశం ఏకగ్రీవరంగా ఆమోదించింది. ఒకే ఆధార్ నంబరుతో మూడు కరెంటు మీటర్లు ఉండటం వల్ల కొంత మందికి తల్లికి వందనం మంజూరు కావటం లేదని, పంచాయితీలకు 2023 నుండి స్టాంపు డ్యూటీ జమకాక జనరల్ ఫండ్ ఉండటం లేదని, రైతులకు ధాన్యం సొమ్ము సత్వరం చెల్లించాలని, గ్రామాల్లో పారిశుద్య పరిరక్షణతో సీజనల్ వ్యాదులను నివారించాలని, మండలాల్లో చేసిన వివిద పనులుకు చెల్లింపులు జరపాలని జడ్పిటిసీ సభ్యులు కోరారు. రౌతులపూడి మండలంలోని గిరిజన గ్రామాల ప్రజల ఆరోగ్య పరిరక్షణకు 2 వారాలు మెడికల్ క్యాంపులు నిర్వహించాలని కాకినాడ కలెక్టర్ షణ్మోహన్ వైద్యఆరోగ్య అధికారులను ఆదేశించారు. సమావేశంలో పాల్గొన్న డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు మాట్లాడుతూ ఒకప్పుడు రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిచిన జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ప్రస్తుతం 305కోట్ల ఆర్థిక భారంతో అన్ని జిల్లాల కంటే అట్టడగున ఉందని, రుణాల రికరవరీలో ప్రజాప్రతినిధులు, అధికారులు సహకరించి బ్యాంకు పూర్వవైభవం కల్పించాలని కోరారు. అలాగే బ్యాంకు స్థలంలో ఉన్న దురాక్రమణలను తొలగించాలని కోరారు. ఏజెన్సీ ప్రాంత జడ్పీటీసిలు తెలియజేసిన సమస్యలపై అధికారులు సత్వరం చర్యలు చేపట్టాలని ఎమ్మెల్సీ అనంత ఉదయబాస్కర్ కోరారు. సర్వసభ్య సమావేశంలో ఉమ్మడి జిల్లా ప్రజలు ఎదుర్కోంటున్న వివిధ సమస్యల పరిష్కారాని ఫలవంతమైన చర్చ జరిగిందని, ఇందుకు సభ్యులు, అధికారులకు జడ్పి చైర్మన్ వేణుగోపాలరావు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో కాకినాడ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ మనీషా, జడ్పి సిఈఓ వివివిఎస్ లక్ష్మణరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు...

# సాగునీరు, డ్రైనేజి వ్యవస్థల ఆధునీకరణకు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం



కాకినాడ, జూలై 2 (నిజం ప్రతినిధి):ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని సాగునీరు, డ్రైనేజి వ్యవస్థల ఆధునీకరణకు, డ్రైనేజి బోర్డు పునరుద్దరణకు రాష్ట్ర ప్రభుతాన్ని కోరుతూ జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం ఏకగ్రీవంగా తీర్మాణం చేసింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం కాకినాడలోని జడ్పి సమావేశ మందిరంలో జరిగింది. జడ్పి చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, డా.బిఆర్ అంబేత్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్, రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, ఎంఎల్ఏలు, ఎంఎల్సీలు, నాలుగు జిల్లాల నుండి జడ్పిటిసి సభ్యులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో తొలుత రాజోలు యంపిపి అధ్యక్షులు కేతా శ్రీనివాసరావు ఆకస్మిక మృతికి సంతాపం ప్రకటిస్తూ సమావేశం రెండు నిమిషాలు మౌనం పాటించింది. అనంతర తొలి అజెండాగా వ్యవసాయ శాఖ సమీక్ష చేపట్టగా, రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యానికి రెండున్నర నెలలుగా చెల్లింపులు పెండింగ్ ఉన్నాయని, రైతులు ఖరీఫ్ సాగుకు పెట్టుబడి లేక అల్లాడుతున్నారని ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ అసంతృప్తి ప్రకటించారు. రైతుల సమస్యలు పట్టని రాష్ట్ర ప్రభుత్వం, అధికారుల తీరును నిరసిస్తూ వైకాపా ప్రజాప్రతినిధులు అందరూ కొద్ది సేపు సభ నుండి వాక్ అవుట్ చేశారు. వారు తిరిగి వచ్చిన అనంతరం మూడూ జిల్లాల సివిల్ సప్లయిస్ అధికారులు రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్నికి కాకినాడజిల్లాలో 80 కోట్లు, బిఆర్ఏ కోనసీమ జిల్లాలో 189 కోట్లు, తూగోజిల్లాలో 130 కోట్లు చెల్లింపులు పెండింగ్ వివరాలను, సత్వర చెల్లింపుకు చేపట్టిన చర్యలను సభ్యులకు వివరించారు. పిడిఎస్ బియ్యాన్ని చేరువలో ఉన్న ఆలమూరు, రామచంద్రపురంలలోని గొడౌన్లలలో కాకుండా, ద్వారపూడిలోని ప్రయివేట్ గొడౌన్ లో నిల్వచేయడం వల్ల ప్రజాధనం వృధా అవుతోందని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు సభ దృష్టికి తెచ్చారు. రైతులు ఖరీఫ్ కు పెట్టుబడిలేక సతమౌతున్న వేళ నీటిపన్ను కడితేనే సిసిఆర్సీ కార్డులు జారీ చేస్తామని వత్తిడి చేయడం సమంజసం కాదని జడ్పిటీసీ సభ్యులు తెలిపారు. ఇరిగేషన్ అధికారులు ఖరీఫ్ సాగునీటి ప్రణాళికను వివరిస్తూ గోదావరి మూడు డెల్టాల పరిధిలో 10.13 లక్షల ఎకరాలకు జూన్-1 నుండి నీరు విడుదల చేసామని సభ్యులకు వివరించారు. గోదావరి డెల్టాలకు విడుదలచేసినట్లే, మెట్ట ప్రాంతంలోని ఏలేరు, భూపతిపాలెం, ముసురుమిల్లి ప్రోజెక్టులు, పుష్కర, పురుషోత్తపట్నం లిఫ్ట్ లు క్రింద ఉన్న 2 లక్షల ఆయకట్టు కూడా జూన్ 1 నుండే ఎందుకు నీరు విడుదల చేయలేదని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అధికారులను నిలదీసారు. ఇరిగేషన్ అధికారుల మధ్య సమన్వయం లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, దీనికి పరిష్కారంగా మెట్ట ప్రాంతంలో ప్రత్యేక ఇరిగేషన్ డివిజన్ ఏర్పాటు అవసరమన్నారు. కాలువలలో మానవ విసర్జితాలను వదులుతున్నా ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవడం లేదని ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారయణ ఆగ్రహం వ్యక్తం చేసారు. వీటిపై కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి వివరణ ఇస్తూ జూన్-1 నాటికి పురుషోత్తపట్నం వద్ద కనీస నీటి మట్టం స్థాయి 14 అడుగులకు దిగువకు ఉన్నందున ఎత్తిపోతల ద్వారా మెట్ట ప్రాంతానికి నీటి విడుదల సాధ్య పడలేదని, ప్రస్తుతం 14.5 స్థాయికి జలాలు ఉన్నందున పుష్కర ద్వారా రేపటి నుండి నీటి సరఫరా జరుగుతుందని తెలిపారు. అలాగే మిగిలిన మెట్ట ప్రోజెక్టుల నుండి జూలై 15 నుండి నీరు విడుదల చేస్తారన్నారు. ఇరిగేషన్, పంచాయతీ, మున్సిపల్ అధికారులు సమన్వయంతో కాలువలో మానవ విసర్జితాలు కలువకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. పరిశ్రమల కాలుష్యాలతో తుల్యభాగ నీరు విషతుల్యమౌతోందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు ఆగ్రహం వ్యక్తం చేసారు. తుల్యభాగ కాలుష్యం సమస్యపై పొల్యూషన్ కంట్రోలు బోర్డు పరిశీలన చేస్తోందని, పరిశ్రమలు కాలుష్య నివారణ చర్యలు ఖచ్చితంగా అమలు పరచేలా చర్యలు గైకొంటామని తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి సభ్యులకు తెలిపారు. కూనవరం డ్రైన్ లో చల్లపల్లి %-% చింతలపూడి లాకుల వరకూ ఉప్పునీరు వెనుకకు తన్నుకు రావడం వల్ల వందలాది ఎకరాల్లో సేద్యం దెబ్బతింటోందని రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ సభ దృష్టికి తెచ్చారు. ఈ సమస్యను పరిశీలించి పరిష్కారానికి ప్రతిపాదనలు సమర్పించాలని డా.బిఆర్అంబేత్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఆ జిల్లా ఇరిగేషన్ అధికారులకు సూచించారు. ఉమ్మడి జిల్లాలోని సాగునీటి కాలువలు, డ్రైన్ల ఆధునీకరణ , డ్రైనేజి బోర్డు అవసరమని పలువురు సభ్యులు ప్రస్తావించగా ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరదామని జడ్పి చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు ప్రతిపాదించిన తీర్మానాన్ని సర్వసభ్య సమావేశం ఏకగ్రీవరంగా ఆమోదించింది. ఒకే ఆధార్ నంబరుతో మూడు కరెంటు మీటర్లు ఉండటం వల్ల కొంత మందికి తల్లికి వందనం మంజూరు కావటం లేదని, పంచాయితీలకు 2023 నుండి స్టాంపు డ్యూటీ జమకాక జనరల్ ఫండ్ ఉండటం లేదని, రైతులకు ధాన్యం సొమ్ము సత్వరం చెల్లించాలని, గ్రామాల్లో పారిశుద్య పరిరక్షణతో సీజనల్ వ్యాదులను నివారించాలని, మండలాల్లో చేసిన వివిద పనులుకు చెల్లింపులు జరపాలని జడ్పిటిసీ సభ్యులు కోరారు. రౌతులపూడి మండలంలోని గిరిజన గ్రామాల ప్రజల ఆరోగ్య పరిరక్షణకు 2 వారాలు మెడికల్ క్యాంపులు నిర్వహించాలని కాకినాడ కలెక్టర్ షణ్మోహన్ వైద్యఆరోగ్య అధికారులను ఆదేశించారు. సమావేశంలో పాల్గొన్న డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు మాట్లాడుతూ ఒకప్పుడు రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిచిన జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ప్రస్తుతం 305కోట్ల ఆర్థిక భారంతో అన్ని జిల్లాల కంటే అట్టడగున ఉందని, రుణాల రికరవరీలో ప్రజాప్రతినిధులు, అధికారులు సహకరించి బ్యాంకు పూర్వవైభవం కల్పించాలని కోరారు. అలాగే బ్యాంకు స్థలంలో ఉన్న దురాక్రమణలను తొలగించాలని కోరారు. ఏజెన్సీ ప్రాంత జడ్పీటీసిలు తెలియజేసిన సమస్యలపై అధికారులు సత్వరం చర్యలు చేపట్టాలని ఎమ్మెల్సీ అనంత ఉదయబాస్కర్ కోరారు. సర్వసభ్య సమావేశంలో ఉమ్మడి జిల్లా ప్రజలు ఎదుర్కోంటున్న వివిధ సమస్యల పరిష్కారాని ఫలవంతమైన చర్చ జరిగిందని, ఇందుకు సభ్యులు, అధికారులకు జడ్పి చైర్మన్ వేణుగోపాలరావు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో కాకినాడ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ మనీషా, జడ్పి సిఈఓ వివివిఎస్ లక్ష్మణరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ



వేలేర్ జులై 2(నిజం న్యూస్ )హన్మకొండ జిల్లా వేలేరు మండల కేంద్రంలోని రైతు వేదిక నందు వేలేరు మండలానికి సంబందించిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ లబ్ధిదారులు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అయినా కల్యాణ లక్ష్మి చెక్కులు షాదిముభారక్ చెక్కులు అప్లికేషన్ పెట్టుకున్న 2 నెలలోనే వ్యవధిలోనే లబ్ధిదారులకు అందచేయడం జరుగుతుందని సంతోషం వ్యక్తం చేశారు, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలాగా లబ్ధిదారులను ఇబ్బంది పెట్టకుండా ఎటువంటి కమీషన్లు తీసుకోకుండా అలసత్వం వహించకుండా ఉండడం మనకు రాదని మనది ప్రజా ప్రభుత్వం, ప్రజా సంక్షేమం ప్రజల శ్రేయస్సు మనకు ముఖ్యమని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వేలేరు మండలం ఎమ్మార్వో హెచ్, కోమి,ఎంపీడీవో లక్ష్మి ప్రసన్న, ఆర్ఐ సురేందర్, రెవెన్యూ బృందం, కాంగ్రెస్ స్థానిక ప్రజా ప్రతినిధులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# బాల కార్మికుల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

మహబూబాబాద్,జులై,2,టౌన్ రిపోర్టర్, హెచ్ ప్రవీణ్( నిజం న్యూస్ బాల కార్మికుల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి,ఆపరేషన్ స్మైల్, ముస్కాన్లను పకడ్బందీగా క్షేత్రస్థాయిలో అమలు చేయాలి,జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్బాల కార్మికుల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ, ఆపరేషన్ స్మైల్, ముస్కాన్లను పకడ్బందీగా క్షేత్రస్థాయిలో అమలు చేయాలనీ, జిల్లా కలెక్టర్ సంబంధిత సిబ్బందిని ఆదేశించారు,బుధవారం కలెక్టరేట్ ఎన్ఐసి హాలులో సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో బాల కార్మిక నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారుగత సంవత్సరం ఆపరేషన్ స్మైల్- 25 కార్యక్రమంలో భాగంగా వివిధ డిపార్ట్మెంటులో కలిసి పనిచేసే 25, మంది పిల్లలను రిస్కు చేయడం జరిగిందని, అందులో భాగంగా 14 మంది యజమానులపై వివిధ పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందన్నారు, రాజస్థాన్1, బీహార్1, ఉత్తరప్రదేశ్ 2, కర్ణాటక 1, ఆంధ్రప్రదేశ్ 1, తెలంగాణ 18 ప్రాంతాల కు చెందిన పిల్లలను వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందన్నారుఆపరేషన్ ముస్కాన్-24,లి కార్యక్రమంలో భాగంగా గత సంవత్సరంలో 22, మంది పిల్లలను రెస్కు చేయడం జరిగిందని, అందులో చత్తీస్గడ్ 1, ఒడిష1, తెలంగాణ 19, లలో కలిపి వారి నివాస ప్రాంతాలకు పంపించి తల్లిదండ్రులకు అప్పగించనైనదన్నారు, డ్రాప్ అవుట్ అయిన పిల్లలకు ఒకేషనల్, తదితర కోర్సులు నిర్వహించాలని, అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్వహణకు ప్రణాళికలు తయారు చేయాలని సూచించారు,బాల కార్మిక నిర్మూలనకు తెలిపిన చట్టాలను శత్రుస్థాయిలో సంబంధిత విభాగాలు పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు, ఈ సమావేశంలో పాల్గొన్న సిడబ్ల్యుసి చైర్ పర్సన్ నాగవాణి, సంబంధిత విభాగాల అధికారుల అభిప్రాయాలు తీసుకున్నారు అనంతరం జూలై 1- 31 వరకు జరిగే ఆపరేషన్ ముస్కాన్ - %శ×% అనే పోస్టర్ ను ఆవిష్కరించారు చిన్నపిల్లలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న ఈ క్రింద చూపిన




నెంబర్లలో సంప్రదించాలని ఆయన సూచించారు చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్స్1098 , 112 ఈ కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ అధికారిని శిరీష, డి.ఎస్.పి తిరుపతిరావు, జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఏ.రవీందర్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, సిడబ్ల్యుసి చైర్పర్సన్ నాగవాణి, సంబంధిత విభాగాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమ్మె వాల్ పోస్టర్స్ ను విడుదల చేసిన జేఏసీ సంఘాల నాయకులు



రామగుండం జులై 2, నిజం న్యూస్. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జూలై 9 న జరిగే దేశ వ్యాప్త సమ్మె ను సింగరేణిలో.. జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో సమ్మె వాల్ పోస్టర్స్ ను జేఏసీ సంఘాల నాయకులు విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం మూడవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని వారు విమర్శించారు.కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లుగా విభజించడాన్ని వారు వ్యతిరేకించారు. ముఖ్యంగా నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని,44 కార్మిక చట్టాలను కొనసాగించాలని, సింగరేణి లో కొత్త గనులు ఏర్పాటు చేయాలని,మారుపేర్ల సమస్యను పరిష్కరించాలని, కార్మికుల కు స్వంత ఇంటి పథకం అమలు చేయాలని,కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలను అమలు చేయాలని,ప్రతి కార్మికుడికి రిటైర్డ్ ఐన తర్వాత కనీస పెన్షన్ 9వేలు చెల్లించాలని తదితర డిమాండ్ లను పరిష్కరించాలని కోరుతూ సింగరేణి యాజమాన్యం కు సమ్మె నోటీసు ను అందజేయడం జరిగిందని, కనుక సింగరేణి లో జూలై 9 న జరిగే దేశ వ్యాప్త సమ్మె ను జయప్రదం చేయాలని వారు కార్మికుల ను కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో..జేఏసీ సంఘాలు ఏఐటియుసి, ఐఎన్టీయుసి, సిఐటియు, టిబిజికేఎస్ మరియు ఐఎఫ్టీయు సంఘాల నాయకులు మడ్డి ఎల్లా గౌడ్, మిర్యాల రాజిరెడ్డి,మెండె శ్రీనివాస్,కే.విశ్వనాథ్ తో పాటు సిపిఐ నగర కార్యదర్శి కనకరాజు, తదితరులు పాల్గొన్నారు.

# హక్కుల రక్షణకై జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేద్దాం

రామగుండం జులై 2, నిజ%శీ% న్యూస్సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులుఆర్ జీ 1 ఏరియా 2ఏ గని వద్ద సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో..ద్వార సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ యొక్క సమావేశానికి ఐ ఎఫ్ టీ యు రీజియన్ ప్రధాన కార్యదర్శి ఈదునూరి రామకృష్ణ అధ్యక్షత వహించడం జరిగింది.ఈ సందర్భంగా..ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ ,ఏ ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు జీ రాములు,టీ ఎస్ యు ఎస్ నాయకులు పోగుల శేఖర్,టీ ఎన్ ఎన్ టి యు సీ నాయకులు రాజనర్సు లు మాట్లాడుతూ... కార్మిక అనేక పోరాటాలతో,త్యాగాలతో సాధించిన కార్మిక చట్టాలను సాధించుకుంటే ప్రభుత్వం వాటిని కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మార్చే కుట్రలకు ఒడిగట్టిందన్నారు.మోడీ ప్రభుత్వం రెండవసారి అధికారంలో వచ్చిన తర్వాత కరోనా




సమయంలో పార్లమెంటులో 29 కార్మిక చట్టాలను 4 కోడ్స్ గా బిల్లు ఆమోదం తెలుపబడిందని, ఇప్పటివరకు కూడా అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం వెనుకడుగు వేస్తుంది అంటే,అది కేవలం కార్మికులు,కార్మిక సంఘాలు ఐక్యతతో ఉన్నారనే భావనతో మాత్రమేనని ఇట్టి కార్మిక వ్యతిరేక విధానాలైన 4 కోడ్స్ కు వ్యతిరేకంగా కార్మికవర్గం ఐక్యతను చాటడానికి జూలై 9 న జరగబోయే ఒక్కరోజు సమ్మెలో కార్మికులందరూ.. పాల్గొని విజయవంతం చేయాలని లేక పోతే 12 గంటల పని దినంతో పాటు, కార్మికులు బానిసత్వంలోకి నెట్టివేయబడతారని ఈ 4 కోడ్స్ వల్ల చాలా అంశాలలో కార్మికులకు నష్టం జరిగే విధానాలు ఉన్నాయి కావున మన యొక్క కార్మిక చట్టాలను కాపాడుకోవడానికి మన వంతుగా మనము సమ్మె విజయవంతం చేయాలని కార్మికులందరికీ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో.. సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు ఈ నరేష్,ఐ రాజేశం,ఎం కొమరయ్య,ఎస్ ప్రసాద్,సంపత్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభివృద్ధి సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం కల్పించాలి..

రామగుండం జూలై 2, (నిజం న్యూస్-స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు కోసం పని చేస్తా..-ప్రతి ఒక్కరికి రక్షకుడిగా ఉంటా..-నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలి..ఎన్.టి.పి.సి లోని ఓ ప్రయివేట్ ఫంక్షన్ హాలో బుధవారం జరిగిన రామగుండం నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల, కార్యకర్తల సన్నాహక సమావేశంలో పాల్గొన్న రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్.ముఖ్య అతిథులుగా నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు సయ్యద్ అజ్మతుల్లా హుస్సేన్, సంగీతం శ్రీనివాస్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ...దళారీ వ్యవస్థ లేకుండా ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకలను అదే విధంగా పని చేయాలని అన్నారు.నా గెలుపు కోసం పని చేసిన ప్రతి ఒక్కరిని గుండెల్లో పెట్టుకొని చూసుకోవాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో..ఇచ్చిన మాట ప్రకారం పేదలకు సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. ఉచిత కరెంట్,మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఇందిరమ్మ ఇళ్లు లాంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు.రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ,సన్న వడ్లకు రూ.500 బోనస్,రైతు భరోసా



ద్వారా..రైతుల ఖాతాల్లో జమ చేసిన గొప్ప ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి అని కొనియాడారు.ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం వడ్ల కట్టింగ్ లేకుండా తడిచిన,రంగు మారిన వడ్లను కొనుగోలు చేపించడం జరిగిందిని చెప్పారు.డివిజన్ లలో,గ్రామాలలో ఉండే కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బి ఆర్ ఎస్ పార్టీ చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.ప్రతి ఇంటికి,గడపకి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలని అన్నారు.ఎన్నికలు ఎప్పుడూ వచ్చినా కాంగ్రెస్




ప్రభుత్వం చేస్తున్న పథకాలతో ధైర్యంగా వెళ్ళి ఓటు అడగాలిని అప్పుడే గెలుస్తారన్నారు.ఎమ్మెల్యే గా నేను గెలవడానికి ఎంత కష్టపడ్డారో మీరు గెలిస్తే ఎక్కువ సంతోషం నాకే ఉంటుందని తెలిపారు.మీ గెలుపు కోసం నా శాయశక్తుల కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో..కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ కార్పొరేటర్లు,మహిళా నాయకురాల్లు,కార్యకర్తలు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించండి



**-స్థానిక సమరానికి సిద్ధం కండి.**
**-యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మండ నాగరాజు పిలుపు.**

బయ్యారం:జులై.02.(నిజం చెపుతాం)కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని,స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు మండ నాగరాజు కాంగ్రెస్ యువ నాయకులకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచులు, ఎంపిటీసీలు,జడ్పీటీసీ, వార్డు సభ్యులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుకు ఎలా సహకారం ఇచ్చారో అదే రీతిలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కీ మద్దతు పలికిన వారిని గెలిపించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రూ.22వేల కోట్లతో రైతు భరోసాను అమలు చేసిందని,రూ.12వేల కోట్లతో పేదలకు రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం సరఫరా చేస్తోందని,55 లక్షల ఇండ్లకు ఉచిత కరెంట్ అందిస్తున్నామని, ఉచిత బస్సు పథకానికి రూ 4వేల కోట్లు ఖర్చు పెడుతున్నట్టు తెలిపారు.అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.

# దేవతల ఆరాధనతో పశుసంపదకు రక్షణ....

- గిరిజనుల దాటుడు పండుగకు విశిష్టత
- వరంగల్ జిల్లా అధ్యక్షులు మాలోత్ సంతోష్ నాయక్

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి జులై 2(నిజం న్యూస్)పశు సంపదకు రక్షణ కల్పించే ఉద్దేశంతో గిరిజనులు జరుపుకునే శీత్లా పండుగ జూలై 8న, పెద్ద పుసాల కార్తె మొదటి మంగళవారం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజు జరుపుకోవాలని సేవాలాల్ సేన వరంగల్ జిల్లా అధ్యక్షులు మాలోత్ సంతోష్ నాయక్ విజ్ఞప్తి చేశారు. ఈ పండుగను రాష్ట్ర స్థాయిలో ఒకే రోజు జరుపుకోవడం వల్ల గిరిజన జాతి ఐక్యత స్పష్టంగా ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు.

గిరిజన సంప్రదాయాల్లో పండుగకు ప్రత్యేక స్థానం

గిరిజనుల ఆచార వ్యవహారాలు, వేషధారణలు, జీవన విధానం ి అన్నీ ప్రకృతి పట్ల ప్రేమ, పూజా తత్వాన్ని ప్రతిబింబిస్తాయి. పశుసంపదను పూజించడం, అలంకరించడం, వాటి ఆరోగ్యం కోసం దేవతలను ఆరాధించడం గిరిజన సంస్కృతిలో కీలక భాగం.

శీత్లా పండుగకు చారిత్రక నేపథ్యం

పూర్వ కాలంలో గిరిజనులు ఎక్కువగా పశుపోషణ మరియు వ్యవసాయంపై ఆధారపడేవారు. పచ్చిక ప్రాంతాల్లో మేకలు, గొర్రెలతో జీవనోపాధి సాగించేవారు. అయితే వాతావరణ మార్పుల వల్ల పశుసంపద రోగాలకు గురై హాని చెందడంతో, తండా పెద్ద కలలో ఏడుగురు దేవతలు ప్రత్యక్షమయ్యారు. వీరిలో ముఖ్యంగా శీత్ల భవాని పూజిస్తే పశుసంపదకు రక్షణ కలుగుతుందని చెప్పినట్లు చెబుతారు. దీంతో ప్రజలు ఈ పండుగను ఆరంభించారు.

సప్త మాతృకల ఆరాధన ి పండుగ విధానం

ఈ పండుగలో గిరిజనులు సప్తమాతృకలు ి మేరామా, తొల్జా, మంత్రాల్, కంకాళీ, హింగ్లా, ద్వాల్లాగర్, శీత్ల భవాని ి అనే దేవతలను పూజిస్తారు. తండాకు సమీపంలో ప్రత్యేకంగా మంటపం నిర్మించి రాళ్ల రూపంలో దేవతా విగ్రహాలను ఒక వరుసగా ఏర్పాటు చేస్తారు. వీటి ఎదురుగా లుంకడియా దేవతా ప్రతిమను స్థాపిస్తారు.

పండుగ పద్ధతి ప్రకారం:

కన్నె పిల్లలు జాజి రంగు పూసి అలంకరించిన మామిడితోరణాల మధ్య దేవతలకు నైవేద్యం సమర్పిస్తారు జొన్నలు, పప్పులు నానబెట్టి వండిన పదార్థాలను "ఘుగ్రీ" అని పిలుస్తారు.

మేళతాళాలతో, గిరిజన వేషధారణలతో యువకులు గొర్రెపోతులను బలి ఇవ్వడానికి తీసుకొస్తారు.

బలి అనంతరం గొర్రెపోతుల పేగులను భవానీ విగ్రహాల



ముందు నుంచి లుంకడియా వరకు పరచి, వాటిపై పశువులను దాటిస్తారు.

దీనినే దాటుడు పండుగగా పిలుస్తారు. ఈ ప్రక్రియ వల్ల పశు సంపద రోగాల నుంచి కాపాడబడుతుందని గిరిజనుల విశ్వాసం.

సాంస్కృతిక వారసత్వానికి నిలువెత్తు నిదర్శనం

శీత్లా పండుగ ద్వారా గిరిజనులు తమ పూర్వీకుల వారసత్వాన్ని సజీవంగా కొనసాగిస్తున్నారు. ప్రతి సంవత్సరం ఈ పండుగను జరుపుకోవడం ద్వారా వారు ప్రకృతి, పశు సంపద, దేవతల పట్ల గౌరవాన్ని వ్యక్తపరుస్తారు.

# టీమిండియా-ఇంగ్లండ్ రెండో టెస్టు ప్రారంభం... బుమ్రాకు రెస్ట్!

ఐదు టెస్టుల సిరీస్ లో భాగంగా టీమిండియా, ఇంగ్లండ్ మధ్య నేడు రెండో టెస్టు ప్రారంభమైంది. ఎడ్జ్ బాస్టన్ లో జరుగుతున్న ఈ మ్యాచ్ లో టాస్ గెలిచిన ఇంగ్లండ్ బౌలింగ్ ఎంచుకుంది. దాంతో భారత్ మొదట బ్యాటింగ్ చేపట్టింది. కాగా, ఈ మ్యాచ్ లో టీమిండియా ప్రధాన పేసర్ జస్ప్రీత్ బుమ్రాకు విశ్రాంతినిచ్చారు. తరచూ గాయపడుతున్న బుమ్రాను... సిరీస్ లో చివరివరకు కాపాడుకునేందుకు వీలుగా ఈ నిర్ణయం తీసుకున్నారు. రెండో టెస్టు కోసం బుమ్రా స్థానంలో పేసర్ ఆకాశ్ దీప్ కు తుదిజట్టులో స్థానం కల్పించారు. అంతేకాకుండా, శార్దూల్ ఠాకూర్ స్థానంలో ఆంధ్రా ఆల్ రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డికి అవకాశం కల్పించారు.మరోవైపు ఆతిథ్య ఇంగ్లండ్ జట్టు ఎలాంటి మార్పులు లేకుండా బరిలో దిగింది. ప్రస్తుతం టీమిండియా స్కోరు 8 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 14 పరుగులు. ఓపెనర్లు యశస్వి జైస్వాల్ 12, కేఎల్ రాహుల్ 1 పరుగుతో ఆడుతున్నారు. ఈ సిరీస్ లోని తొలి టెస్టులో ఇంగ్లండ్ విజయం సాధించిన సంగతి తెలిసిందే.

# శీత్లా భవాని పండుగ సందర్భంగా లంబాడి ఉద్యోగులకు స్థానిక సెలవు ప్రకటించాలి

### %-%సేవాలాల్ సేన వినతి జిల్లా అధ్యక్షులు మాలోత్ సంతోష్ నాయక్

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి జులై 2(నిజం న్యూస్)రాష్ట్రవ్యాప్తంగా 08వ తారీకు మంగళవారం నాడు జరిగే లంబా"ఢీ" జాతి ప్రకృతి పండుగ అయిన శీత్లా భవాని పండుగ సందర్భంగా గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న లంబాడి (బంజారా) ఉద్యోగులకు స్థానిక సెలవు ప్రకటించాల్సిందిగా సేవాలాల్ సేన ఆధ్వర్యంలో వినతి తెల్పారు. ఈ మేరకు సేవాలాల్ సేన వరంగల్ జిల్లా అధ్యక్షులు మాలోత్ సంతోష్ నాయక్ , గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ గౌ. శ్రీమతి సౌజన్య గారికి ప్రత్యేకంగా వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,గిరిజనుల జీవన పద్ధతి, ఆచార వ్యవహారాల్లో శీత్లా భవాని పండుగకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. పశుసంపదను రక్షించే ఉద్దేశంతో జాతి మొత్తం ఐక్యంగా



జరుపుకునే ఈ పండుగను గౌరవిస్తూ, లంబాడి ఉద్యోగులకు ఒక ప్రత్యేక సెలవు ప్రకటించి వారి సంప్రదాయాలకు ప్రాధాన్యం కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం," అని సంతోష్ నాయక్ తెలిపారు.

# నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన

### - నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన-వ్యవసాయ అధికారి రాంజీ.

బయ్యారం:జులై. 02.(నిజం చెపుతాం)నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించేందుకు బయ్యారం మండల వ్యవసాయ అధికారి రాంజీ మండలంలోనీ గంధంపల్లి-కొత్తపేట పంచాయతీలో సాయిబాబా ట్రేడర్స్ వద్ద అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. నానో యూరియా అనేది నానో టెక్నాలజీ ఉపయోగించి తయారు చేసిన ద్రవరూప ఎరువు. ఇది సంప్రదాయ యూరియాకు ప్రత్యామ్నాయంగా ఉపయోగపడుతుందనీ నానో యూరియాలో నత్రజని కణాలు చాలా చిన్న పరిమాణంలో ఉంటాయి. దీనివల్ల మొక్కల పెరుగుదల మెరుగ్గా ఉంటుంది. నానో యూరియా వాడకం వల్ల భూమికి హాని తక్కువ,నీటి వినియోగం తగ్గుతుందనీ పంట దిగుబడి కూడా పెరుగుతుందని వారు అన్నారు. నానో




యూరియా వినియోగంపై మండలంలో రైతులకు అవగాహన కల్పించేందుకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. నానో యూరియా వాడే ముందు,దాని వినియోగంపై పూర్తి అవగాహన పొందడం చాలా ముఖ్యం. అవసరమైతే వ్యవసాయ అధికారులను సంప్రదించాలని ఏఓ రాంజీ రైతులను కోరారు.

# ఈనెల 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

### - సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్.

భూపాలపల్లి జయశంకర్ (నిజం చెపుతాం) జూలై 2: జులై 9న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని మారపల్లి మల్లేష్ పిలుపునిచ్చారు. బుధవారం రోజున జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలన్నారు. పెట్టుబడ్డిదారుల ప్రయోజనాల కోసం కార్మికులకు ఉన్న హక్కులను కాళ్లరాస్తున్నారన్నారు. పనిగంటలు పెంచడంతోపాటు కార్మిక వర్గాన్ని ఐక్యంగా లేకుండా నాలుగు లేబర్ కోడ్ లతో బలిచ్చే విధంగా తీసుకొచ్చిన లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అన్ని రంగాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో



ఏఐఎస్ఎ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి శీలపాక నరేష్, రాజు పాల్గొన్నారు. డి

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ భూమి పూజలో పాల్గొన్న మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్

జడ్చర్ల జూలై2, (నిజం చెపుతాం మున్సిపల్ పరిది లో లిమున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ దోరేపల్లి లక్ష్మీ రవీందర్ , వారి 08 వ వార్డులో ఇందిరమ్మ ఇళ్లు లబ్ధి పొందిన హౌసింగ్ బోర్డు కాలనీ కి చెందిన .రాజ్యలక్ష్మి కాళీ స్థలం లో నేడు ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణంలో భాగంగా భూమి పూజలో పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల హౌసింగ్ కార్పొరేషన్ ఏఇ ఖాజా మొయినుద్దీన్ , వార్డు ఆఫీసర్ నంధకిషోర్, కౌన్సిలర్ చైతన్య చౌహాన్, వార్డు సభ్యులు కాంగ్రెస్ నాయకులు ,కృష్ణా రావు, పవన్, తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదలకు ఇండ్లు






రామగుండం జూలై 2, నిజం న్యూస్ జూలై 2,2025 రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని జంగాలపల్లి ప్రాంతంలో నిర్మితమైన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయానికి దాదాపు..రూ.10 కోట్ల వ్యయంతో చేపట్టిన భూగర్భ,డ్రైనేజీ, మంచినీటి సరఫరా అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా.. రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్ రాజ్ ఠాగూర్ విచ్చేసి,ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వర్తించారు. ఆయనతో పాటు జిల్లా అదనపు కలెక్టర్ మరియు మున్సిపల్ ఇంచార్జ్ అరుణశ్రీ హాజరై ఈ అభివృద్ధి పనులకు బాటవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సౌకర్యం కోసం నిరంతరాయంగా శ్రమిస్తోందని,ముఖ్యంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల జీవన నాణ్యతను మెరుగుపర్చే దిశగా,ఈ వసతులు చాలా కీలకమని పేర్కొన్నారు. అభివృద్ధి పనులకు ప్రభుత్వం విడదల చేసిన రూ.10 కోట్ల నిధులు ప్రజల అవసరాలను తీర్చడంలో మేలైన మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. ఈ అభివృద్ధి పనులు పూర్తి కాకముందే అనేక కష్టాలు ఎదుర్కొంటున్న ప్రజలకు త్వరలోనే,శుభవార్త లభిస్తుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రామగుండం నగరాన్ని శుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో తీసుకుంటున్న ఈ ప్రాజెక్టులు భవిష్యత్తులో మరిన్ని ప్రగతిపథాల్ని తెరువుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అడిషనల్ కలెక్టర్ అరుణ శ్రీ మాట్లాడుతూ... నగరపాలక సంస్థ నిర్దేశించిన విధంగా ప్రాజెక్టుల పనులు నాణ్యతతో పాటు,వేగంగా పూర్తిచేయడం మున్సిపల్ అధికారుల ధర్మమని అన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో శుద్ధమైన మంచినీటి సరఫరా మరియు సమగ్ర డ్రైనేజీ వ్యవస్థ ప్రధాన పాత్ర పోషిస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో.. మేయర్,మున్సిపల్ కమిషనర్,కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు,స్థానిక నాయకులు,గణనీయమైన సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపు సమయంలో భాగంగా అభివృద్ధి పనుల రూపరేఖలు ప్రజలకు వివరించడమేగాక,ప్రజల అభిప్రాయాలను సేకరించడం జరిగింది.

# బనకచర్ల ప్రాజెక్టు పై సంచలన వ్యాఖ్యలు చేసిన జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి

జడ్చర్ల జూలై2 (నిజం చెపుతాం) "బనకచర్ల ఆపడానికి లేఖలు రాస్తే సరిపోదు..చంద్రబాబు కోవర్టులకు కాంట్రాక్టులు కరెంటు కట్ చేయండితెలంగాణకు నీళ్లు, విద్యుత్ అవసరం ఉన్న సమయంలో బనకచర్ల లాంటి విభజనోత్తర ప్రాజెక్టులను కట్టడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే , ఇది తెలంగాణ ప్రజల హక్కులను ఖండించడం అన్నారు."చంద్రబాబు నాయుడు కట్టే బనకచర్ల ప్రాజెక్టును ఆపాలంటే, కోవట్లకు నీటి కనెక్షన్లు, కరెంట్ కనెక్షన్లు కట్ చేయండి. ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఒక్క రూపాయి కూడా మంజూరు చేయకుండా ఆపండి. అప్పుడు ప్రాజెక్టు ఆటోమేటిక్‌గా బంద్ అవుతుంది" అని గారు ఘాటు వ్యాఖ్యలు చేశారు.



# సమాచార హక్కు రక్షణ చట్టం సామాన్యుడి చేతిలో బ్రహ్మాస్త్రం అడ్వకేట్ బద్మి రవిశంకర్

జడ్చర్ల జూలై 2 (నిజం చెపుతాం)సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సామాన్యుడి చేతిలో బ్రహ్మాస్త్రం వజ్రాయుధం లాంటిదని. అడ్వకేట్ బద్మి రవిశంకర్ అన్నారు గ్రామపంచాయతీ నుంచి మొదలుకొని పార్లమెంట్ వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయంలో పౌరులకు కావలసిన సమాచారాన్ని తీసుకోవచ్చని. దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో సమాచారం పొందవచ్చు అన్నారు. ప్రశ్నిస్తేనే పారాధర్మక జవాబు దారితనం మొదలవుతుందని ప్రతి



పౌరుడు ప్రశ్నించడం ప్రశ్నించే తత్వాన్ని అమర్చుకోవాలన్నారు ప్రతి ప్రభుత్వం కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం బోర్డులు ఏర్పాటు చేసి. అధికారుల ఫోన్ నెంబర్లు ఏర్పాటు చేసి అధికారుల ఫోన్ నంబర్లు రాయాలన్నారు 30 రోజుల్లో దాటిన దరఖాస్తులన్నీ పెండింగ్ లేకుండా అధికారులు నిర్లక్ష్యం వహించదని కోరారు సమాచార హక్కు చట్టం నిర్లక్ష్యం వహించవద్దని అడ్వకేట్ ,బాద్మి రవి శంకర్. విన్నవించారు

# నాలుగు లేబర్ కోడ్ ల రద్దు కోసం సింగరేణి లో సమ్మె ను జయప్రదం చేయండి






రామగుండం జూలై 2, నిజం న్యూస్ జేఏసీ సంఘాల నాయకులు..కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జూలై 9 న జరిగే దేశ వ్యాప్త సమ్మె ను సింగరేణి లో జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం జిడికె 11వ ఇంక్లైన్ లో జరిగిన గేట్ మీటింగ్ లో జేఏసీ సంఘాల నాయకులు కార్మికుల ను కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ... కేంద్రం లోని బిజేపి ప్రభుత్వం మూడవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని వారు విమర్శించారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లుగా విభజించడాన్ని వారు వ్యతిరేకించారు. ముఖ్యంగా నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని,44 కార్మిక చట్టాలను కొనసాగించాలని, సింగరేణి లో కొత్త గనులు ఏర్పాటు చేయాలని,మారుపేర్ల సమస్యను పరిష్కరించాలని, కార్మికుల కు స్వంత ఇంటి పథకం అమలు చేయాలని,కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలను అమలు చేయాలని,ప్రతి కార్మికుడికి రిటైర్డ్ ఐన తర్వాత కనీస పెన్షన్ 9వేలు చెల్లించాలని తదితర డిమాండ్ లను పరిష్కరించాలని కోరుతూ సింగరేణి యాజమాన్యం కు సమ్మె నోటీసు ను అందజేయడం జరిగిందని,కనుక సింగరేణి లో జూలై 9 న జరిగే దేశ వ్యాప్త సమ్మె ను జయప్రదం చేయాలని వారు కార్మికుల ను కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో..జేఏసీ సంఘాలు ఏఐటియుసి, ఐఎన్టీయుసి,సిఐటియు, టిబిజికేఎస్ మరియు ఐఎఫ్టీయు సంఘాల నాయకులు మడ్డి ఎల్లా గౌడ్,తుమ్మల రాజిరెడ్డి, వడ్డెపెల్లి శంకర్, కే.విశ్వనాథ్ లు పాల్గొని ప్రసంగించారు. ఇంకా ఈ సమావేశంలో జేఏసీ సంఘాల నాయకులు ఆరెల్లి పోషం,రంగు శ్రీను, నాయిని శంకర్,గొడిషల నరేశ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న పశువుల పట్టివేత





ఏటూరు నాగారం జులై 2(నిజం చెపుతాం)అక్రమంగా పశువులను తరలిస్తున్న ఓ డీసీఎం వ్యాన్ ఏటూరు నాగారం అటవీ శాఖ చెక్‌పోస్టు వద్ద పట్టుబడింది. ఒడిశా నుంచి హైదరాబాద్‌కు పశువులను అక్రమంగా తరలిస్తున్నట్లు తేలింది. వివరాల్లోకి వెళ్తే.. ఒడిశా నుంచి హైదరాబాద్‌కు డీసీఎం వ్యాన్‌లో అక్రమంగా పశువులను తరలిస్తూ.. అవి కనిపించకుండా కూరగాయల ట్రేలను అడ్డుపెట్టారు. ఏటూరు నాగారం చెక్ పోస్టు వద్ద అటవీశాఖ అధికారులను గమనించిన డీసీఎం డ్రైవర్ వేగం పెంచాడు. దీంతో అధికారులు పోలీసులు రెండు కిలోమీటర్ల మేర డీసీఎం వ్యాన్‌ను వెంబడించి పట్టుకున్నారు. అనంతరం ఆ వాహనాన్ని తనిఖీ చేయగా.. అక్రమంగా పశువులను తరలిస్తున్నట్లు వెలుగు చూసింది. దీంతో సదరు అటవీశాఖ సిబ్బంది, అధికారులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వ్యాన్ స్వాధీనం చేసుకొని, పశువులను భూపాలపల్లిని గోశాలకు తరలించారు. స్వాధీనం చేసుకున్న డీసీఎంను పోలీసులకు అప్పగించినట్లు రేంజ్ ఆఫీసర్ అబ్దుల్ రెహమాన్ తెలిపారు. వ్యాన్‌లో 28 పశువులు ఉన్నాయని వాటిని గోశాలకు తరలించినట్లు ఎస్సై రాజకుమార్ తెలిపారు. అక్రమంగా పశువుల రవాణాకు పాల్పడుతున్న వారిపై కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. గతంలో కూడా చర్ల ప్రాంతం నుంచి ఇదే తరహాలో పశువులను అక్రమంగా కట్టేసి నిబంధన విరుద్ధంగా తరలించారు